RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 11 సంచిక : 85 శనివారం 08 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## రేవంత్ రెడ్డి సినిమా హీరోలను జైల్లో పెట్టారు!:




- ఓట్ల కోసం ఈరోజు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారని విమర్శ
- కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడేళ్ల నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరిక
- రెండేళ్ల రేవంత్ రెడ్డి పాలనలో నలుగురు సోదరులు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా

## ప్రైవేటు విద్యాసంస్థలు తమాషా చేస్తే తాటతీస్తా..

- ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు
- కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని ప్రశ్నించారు సీఎం రేవంత్‌రెడ్డి.



ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయి..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కాగా, ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు ఆవేదన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది.

మిగతా 2 లో

## కేటీఆర్, హరీశ్‌పై మంత్రి సీతక్క ఫైర్

- ఓటమి భయంతోనే హరీశ్ రావు ప్రచారం చేస్తున్నారని విమర్శ
- వైన్, మైన్, ల్యాండ్ మాఫియాలతో బీఆర్ఎస్ విధ్వంసం సృష్టించిందని ఆరోపణ
- సొంత చెల్లిని, మాగంటి తల్లిని కేటీఆర్ మోసం చేశారు



బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులపై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారిద్దరి హడావిడి చూస్తుంటే బీఆర్ఎస్‌కు ఓటమి ఖాయమని అర్థమవుతోందని ఆమె ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆమె, కేటీఆర్, హరీశ్ రావుల తీరుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తన సొంత చెల్లితో పాటు మాగంటి తల్లిని కూడా మోసం చేశారని సీతక్క ఆరోపించారు. "మాగంటి తల్లి ఆవేదన చూస్తే కేటీఆర్ ఎంత మోసకారో స్పష్టమవుతోంది. 91 ఏళ్ల వృద్ధురాలని కూడా చూడకుండా ఆమెను అవమానపరిచారు. ఈ ఆరోపణలపై కేసీఆర్ సమాధానం చెప్పాలి. కేటీఆర్ తీరును తెలంగాణ మహిళలందరూ గమనించాలి" అని ఆమె కోరారు. అనంతరం హరీశ్ రావుపై విమర్శలు గుప్పించారు. "నిశ్శబ్ద విప్లవం అని హరీశ్ రావు ప్రగల్భాలు పలుకుతున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే మాట అన్నారు. కానీ ఆ నిశ్శబ్ద విప్లవమే మిమ్మల్ని నిండా ముంచింది. నిన్నటి వరకు విషాదంలో ఉన్న ఆయన, ఇప్పుడు హడావుడిగా బయటకు వచ్చి ఎందుకు

- మిగతా 2 లో

## ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు




- మోదీ ఎన్నికలు దొంగిలించి ప్రధాని అయ్యారని రాహుల్ సంచలన ఆరోపణ
- ఈ నిజాన్ని దేశ యువతకు ఆధారాలతో వివరిస్తానని ప్రకటన
- నకిలీ ఓట్లు, నకిలీ ఫోటోలతో బీజేపీ మోసాలకు పాల్పడుతోందని విమర్శ

## లాలూ, సోనియాకు కుమారుల భవిష్యత్ గురించే ఆలోచన

- ఆ గుర్తులపై నొక్కకపోతే జంగిల్ రాజ్ తిరిగి వస్తుందని హెచ్చరిక
- ప్రధాని మోదీ నేతృత్వంలో నక్సల్ రహిత భారత్ వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు.
- ఆయన పార్టీ సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడంతో పాటు రామ మందిర నిర్మాణాన్ని అడ్డుకుంది."



ఢిల్లి : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తప్పకుండా ఘన విజయం సాధిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. నవంబర్? 11న జరిగే పోలింగ్?లో కమలం లేదా బాణం గుర్తుపై నొక్కకపోతే జంగిల్ రాజ్? తిరిగి వస్తుందని హెచ్చరించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో నక్సల్? రహిత భారత్ వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. నక్సల్? ప్రభావిత ప్రాంతాలైన జమయీ సహా అనేక ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని గుర్తు చేశారు. జమయీ, భగల్‌పుర్‌లో

- మిగతా 2 లో

## రూ.లక్ష కోట్లకు ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా ఆర్జేడీ నేతలకు తెలియదు

- బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్‌కు ఘోర ఓటమి తప్పదని ప్రధానిజోస్యం
- పాయింట్ బ్లాంక్‌లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించిందని ప్రధాని ఆరోపించారు.



ఆర్జేడీ నేతలకు లక్ష కోట్లలో ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా తెలియదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్‌కు ఘోర ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. కూటమికి సారథ్యం వహిస్తున్న మూడు దశాబ్దాలకుపైగా తాను గెలవని స్థానాలను కాంగ్రెస్‌కు కేటాయిం చిందన్నారు. పాయింట్ బ్లాంక్‌లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించిందని ప్రధాని ఆరోపించారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఔరంగాబాద్ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, కాంగ్రెస్, ఆర్జేడీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

- మిగతా 2 లో

## ప్రజల చేతిలో పల్లె రహదారుల సమాచారం

- అధికారులతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష
- త్వరలో జియో రూరల్ రోడ్ మేనేజ్‌మెంట్ సిస్టం' తీసుకొస్తామని వెల్లడి
- "రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలి.



అమరావతి : ప్రజలకు నాణ్యతతో కూడిన స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలన్నదే తన ముందున్న ప్రధాన లక్ష్యమని పవన్ కల్యాణ్? వెల్లడించారు. తన ప్రతి అడుగూ ఆ దిశగానే ఉంటాయని తెలిపారు. జల్ జీవన్ మిషన్, పల్లె పండగ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలని పవన్ కల్యాణ్? స్పష్టం చేశారు. పల్లె రోడ్ల సమాచారం ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలో సరికొత్త సాంకేతికతను ఆవిష్కరించబోతున్నట్టు తెలిపారు. 'జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టం' ద్వారా గ్రామీణ రోడ్ల పూర్తి సమాచారాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకునే సాంకేతికతను అందుబాటులోకి తీసుకురానున్నట్టు తెలిపారు. సాస్కీ నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని ప్రారంభించేందుకు

- మిగతా 2 లో

## శ్రీ చరణి ఇచ్చిన జెర్సీని ఆప్యాయంగా స్వీకరించిన సీఎం చంద్రబాబు

- ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన క్రికెటర్ శ్రీ చరణి
- సీఎంకు టీమిండియా సంతకాలతో కూడిన జెర్సీ బహూకరణ
- భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం ఆకాంక్ష
- శ్రీ చరణిని అభినందించిన మంత్రి నారా లోకేశ్
- తెలుగమ్మాయికి భారీ ప్రోత్సాహకం ప్రకటించిన ప్రభుత్వం
- గ్రూప్-1 ఉద్యోగంతో పాటు రూ.2.5 కోట్ల నజరానా

ఐసీసీ మహిళల ప్రపంచకప్ గెలిచిన భారత క్రికెట్ జట్టు సభ్యురాలు, తెలుగమ్మాయి శ్రీ చరణి ముఖ్యమంత్రి చంద్రబాబును నేడు మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా తనతో పాటు సహచర క్రీడాకారులు సంతకాలు చేసిన టీమిండియా జెర్సీని ఆమె ముఖ్యమంత్రికి బహూకరించింది. శ్రీ చరణి అభిమానంతో ఇచ్చిన ఆ జెర్సీని సీఎం చంద్రబాబు ఆప్యాయంగా స్వీకరించారు. శుక్రవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు. శ్రీ చరణికి ఆయన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ




చరణిని, మహిళా క్రికెట్ జట్టును ముఖ్యమంత్రి

- మిగతా 2 లో

## 150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం



### స్వాతంత్ర్య సమరయోధుల్లో ఐక్యత రగిలించిన గీతమన్న జగన్

### భావతరాల కోసం కలిసి పనిచేద్దామని ప్రజలకు పిలుపు

జాతీయ గేయం 'వందేమాతరం' రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన 'ఎక్స్' వేదికగా ఒక ట్వీట్ చేశారు. "150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం" అంటూ జాతీయ గేయానికి నీరాజనాలర్పించారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ పవిత్ర గీతం మన స్వాతంత్ర్య సమరయోధుల్లో గొప్ప ఐక్యతా భావాన్ని రగిలించిందని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. ఆ స్ఫూర్తే మనందరికీ ఆదర్శమని తెలిపారు. అదే స్ఫూర్తితో మన భవిష్యత్ తరాల కోసం,

- మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శనివారం 08 - 11 - 2025

# సంపాదకీయం

## రోదసీలో ఆత్మనిర్భరత

ఇస్రో చరిత్రలో అత్యంత బరువైన నాలుగువేల నాలుగువందల పదికిలోల కమ్యూనికేషన్ శాటిలైట్ నిర్దేశిత కక్ష్యలోకి దిగ్విజయంగా ప్రవేశించింది. భారత నౌకాదళ సమాచార అవసరాలు తీర్చడానికి ఉద్దేశించిన ఈ అత్యాధునిక ఉపగ్రహాన్ని జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి ప్రవేశపెట్టడానికి ఎప్పటిలాగానే బాహుబలి రాకెట్ వాహనమైంది. చంద్రయాన్ 3లో వాడిన లాంచ్ వెహికల్ మార్క్%-%3ని సాంకేతికంగా మరిన్ని మెరుగులు దిద్ది, శక్తిని సైతం మరో పదిశాతం పెంచి ఈమారు వినియోగించారు. నలభైమూడున్నర మీటర్ల ఎత్తున్న ఈ వాహక నౌకకు ఇది ఐదో ప్రయాణం. రాబోయే రోజుల్లో మానవసహిత అంతరిక్ష యాత్రలకు ఈ రాకెట్‌నే వాడబోతున్నందున ఈ ప్రయోగం అనేక కారణాల రీత్యా కీలకమైనది. అత్యంత బరువైన ఉపగ్రహాల ప్రయోగానికి ఇతరదేశాల ప్రైవేటు సంస్థలపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఈ ఆత్మనిర్భరత ప్రశంసనీయమైనది. పన్నెండేళ్ళక్రితం ఫ్రెంచ్ గయానానుంచి ప్రయోగించిన జీశాట్ 7 కాలపరిమితి ముగియడంతో దానిస్థానంలో మరింత ఆధునికమైన, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఈ కొత్త ఉపగ్రహం వచ్చిచేరింది. మరో పదేళ్ళపాటు సువిశాల భారతీయ తీరప్రాంతాన్ని కాపలాకాయడంలో మన నౌకాదళానికి తన సమర్థవంతమైన, వేగవంతమైన సేవలతో సహకరించబోతోంది. భారీ ఉపగ్రహాన్ని భద్రంగా దాచుకున్న ఓ అతిభారీ రాకెట్ శ్రీహరికోట సతీష్‌ధావన్ స్పేస్ సెంటర్‌నుంచి నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకుపోయిన ఈ దృశ్యాలు చూసినవారికి 1960లలో మన శాస్త్రవేత్తలు సైకిల్ మీద ఒక రాకెట్ విడిభాగాన్ని మోసుకుపోతున్న అలనాటి బ్లాక్ అండ్ వైట్ చిత్రం గుర్తుకు వచ్చేవుంటుంది. 1963లో తిరువనంతపురం సమీపంలోని తుంబా ప్రయోగక్షేత్రం నుంచి ఏడువందల పదమూడు కేజీల బరువున్న రాకెట్ ఓ ముప్పైకేజీల పేలోడ్‌ని రెండువందల ఏడు కిలోమీటర్ల ఎత్తువరకూ మోసుకుపోవడంతో ఈ ప్రయాణం ఆరంభమైంది. చిన్నచిన్న అడుగులతో ప్రస్థానం కొనసాగి జీఎస్ఎల్వీవంటి భారీ రాకెట్‌తో, తరువాత దానిని సైతం పలు రీతుల్లో ఆధునికీకరించుకుంటూ దేశం చేసిన సాహసాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. ఎడ్లబండి మీద ఉపగ్రహాన్ని తీసుకుపోయిన కాలంనుంచి అంతరిక్షకేంద్రం నిర్మాణానికి నడుంబిగించడం వరకూ సాగిన 'ఇస్రో' ప్రస్థానం మనసు పులకింపచేస్తుంది. బడ్జెట్ కేటాయింపుల్లో పాలకులు ప్రదర్శించే కాపీనాన్నీ తట్టుకొని నిలిచి, తనకు ఇచ్చినదానితోనే అనేకానేక ప్రయోగాలు చేసింది. ఆంగ్లచిత్రాలకంటే తక్కువ ఖర్చుతో అంతరిక్షయాత్రలు చేసివస్తోంది. గగనయానాలు, చంద్రయానాలు, సూర్యనమస్కారాలు, అంగారక అధ్యయనాలతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. ఒకేమారు వంద ఉపగ్రహాలను విభిన్నమైన కక్ష్యల్లోకి వెదజల్లగలిగే సమర్థతను పెంచుకుంది. శతాధిక రాకెట్ ప్రయోగాలతో ఐదువందల యాభై ఉపగ్రహాలను నింగికి చేర్చింది. విదేశీ ఉపగ్రహప్రయోగ వ్యాపారం చేస్తూ దేశానికి సంపాదించిపెడుతోంది. అంతరిక్షంలో రెండుఉపగ్రహాలను అనుసంధానించి, మళ్ళీ విడదీసిన స్పేడెక్స్ ప్రయోగం సాంకేతిక అద్భుతమే కాదు, అంతరిక్ష కేంద్రం నిర్మాణం కలను సాకారం చేయడంలో మరో అడుగు. నేడు అగ్రరాజ్యాల సరసన దేశం తలెత్తుకొని నిలబడటంలో సోవియట్ యూనియన్ సహకారం విస్మరించలేనిది. తదనంతరం ఆ సహకారానికీ, పరిజ్ఞానం బదలాయింపుకీ అడ్డుపడిన అమెరికా మనను పెట్టిన కష్టాలు ఎప్పటికీ విస్మరించలేనివి. భారతదేశం నుంచి రోదసీలోకి వెళ్ళబోతున్న గగన్‌యాన్ వ్యోమగాములు నలుగురిని ప్రధాని మోదీ గత ఏడాది దేశానికి పరిచయం చేస్తూ, నలభైయేళ్ళ తరువాత భారతీయులు అంతరిక్షంలోకి వెడుతున్నారు అని ఓ మాటన్నారు. మంచి గతాన్ని స్మరించడం మోదీకి ఇష్టం ఉండదు కానీ, ప్రజలకు మాత్రం రాకేశ్ శర్మ అంతరిక్షయానం, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రశ్నకు 'సారే జహాసే అచ్ఛా' అంటూ అతడిచ్చిన సమాధానం గుర్తుకొచ్చాయి. నలుగురు వీరులను అంతరిక్ష యాత్రకు సిద్ధం చేసే క్రమంలో మొన్న జూన్‌లో శుభాంశు శుక్లా రోదసిలో కాలూనిన రెండవ భారతీయుడుగా, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్-ఎస్)లో అడుగిడిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించాడు. 'నాసా'కు ఆరువందలకోట్లు చెల్లించి మరీ ఈ యాక్సియం4 యాత్రలో పాలుపంచుకున్న శుక్లాకు లభించిన అనుభవం, నైపుణ్యం భారత భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు ఉపకరిస్తుంది. మరో పదేళ్ళలో సొంత అంతరిక్ష కేంద్రం కట్టుకోవాలని, మరో పన్నెండేళ్ళకు చంద్రుడిమీద మన వ్యోమగాములు కాలూనాలని లక్ష్యాలు పెట్టుకొని దేశాన్ని స్పేస్ సూపర్‌పవర్‌గా తీర్చిదిద్దుతున్నందుకు ఇస్రోను అభినందించాలి.

## 150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం" అంటూ జగన్ ట్వీట్

**మొదటిపేజీ తరువాయి** - వారి అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో 'వందేమాతరం' ఒక శక్తిమంతమైన రణనినాదంగా నిలిచింది. ప్రముఖ రచయిత బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న ఈ గీతాన్ని రచించారు. అనంతరం 1882లో ఆయన రాసిన బెంగాలీ నవల 'ఆనందమఠ్'లో దీనిని తొలిసారిగా ప్రచురించారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఈ గీతాన్ని జాతీయ గేయంగా అధికారికంగా ప్రకటించారు.

## కేటీఆర్, హరీశ్‌పై మంత్రి సీతక్క ఫైర్

**మొదటిపేజీ తరువాయి** - ప్రచారం చేస్తున్నారు ఓటమి భయంతోనే 24 గంటలు గడవకముందే ప్రచారానికి వచ్చారు" అని సీతక్క విమర్శించారు. ఓటమి తప్పదని తెలిసి వాస్తవాలు దాచిపెట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై కూడా సీతక్క తీవ్ర విమర్శలు చేశారు. "తెలంగాణలో వైన్, మైన్, ల్యాండ్, శాండ్ మాఫియాలతో మీరు విధ్వంసకర పాలన సాగించారు. అందుకే గత ఎన్నికల్లో ప్రజలు మీకు తగిన గుణపాఠం చెప్పారు. పదేళ్లలో కనీసం ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వని దుష్ట పాలన కేసీఆర్‌ది. మీరు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విడిపిస్తోంది" అని అన్నారు. తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి పథకాలతో ప్రజల సమస్యలను పరిష్కరిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో కనీస మౌలిక వసతులు కల్పించకుండా నగరాన్ని ముంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె ఆరోపించారు.

## శ్రీ చరణి ఇచ్చిన జెర్సీని ఆప్యాయంగా స్వీకరించిన సీఎం చంద్రబాబు

**మొదటిపేజీ తరువాయి** - చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ప్రపంచకప్ గెలిచి భారత మహిళల సత్తాను ప్రపంచానికి చాటి చెప్పారని ప్రశంసించారు. ఎందరో యువ క్రీడాకారిణులకు శ్రీ చరణి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరఫున ఓ వీణ బొమ్మను జ్ఞాపికగా బహూకరించారు. ఈ క్రమంలో, తనకు మద్దతుగా నిలిచినందుకు శ్రీ చరణి ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు, గన్నవరం విమానాశ్రయంలో శ్రీ చరణికి ఘన స్వాగతం లభించింది. మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడు కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆమెకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. వారంతా ఆమెతో పాటు సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా, శ్రీ చరణి చారిత్రక విజయానికి గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రోత్సాహకాలను ప్రకటించారు. ఆమెకు రూ. 2.5 కోట్ల నగదు బహుమతిని అందజేయనున్నట్లు తెలిపారు. దీంతో పాటు కడపలో ఇల్లు నిర్మించుకునేందుకు వెయ్యి చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తున్నామని, గ్రూప్-1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగాన్ని కూడా కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

## రేవంత్ రెడ్డి సినిమా హీరోలను జైల్లో పెట్టారు!

**మొదటిపేజీ తరువాయి** - సినిమా హీరోలను జైల్లో పెట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు సినిమా కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు విమర్శించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన 'మీట్ ది ప్రెస్'లో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మూడేళ్ల పాటు నరకయాతన తప్పదని హెచ్చరించారు. వికాసానికి, విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రజలు తమకు ఏది కావాలో తేల్చుకోవాలని కోరారు. రేవంత్ రెడ్డి పాలనలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పాలనలో నలుగురు సోదరులు మాత్రమే సంతోషంగా ఉన్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను రేవంత్ రెడ్డి విస్మరించారని ధ్వజమెత్తారు. ప్రజలను బ్లాక్‌మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుంటే రేషన్ కార్డులు ఆగిపోతాయని, పెన్షన్ పెరగదని చెప్పడం సరికాదని హితవు పలికారు. కంటోన్మెంట్‌లో 6 వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఏమయ్యాయో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని విమర్శించారు. రెండేళ్లుగా అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వని కాంగ్రెస్, జూబ్లీహిల్స్ ఎన్నికలు వచ్చాయని ఇప్పుడిచ్చిందని ఆరోపించారు. పీజేఆర్ మీద రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అంతగా అభిమానం ఉంటే 2023లో పీజేఆర్ కుమారుడికి టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని ప్రశ్నించారు.

# ప్రజల చేతిలో పల్లె రహదారుల సమాచారం




**మొదటిపేజీ తరువాయి** - సిద్ధంగా ఉండాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. మంగళగిరి లోని క్యాంపు కార్యాలయంలో పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకాలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిధులు అందుబాటులో ఉన్నా పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అటవి తల్లిబాట, జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా తక్షణం ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రతి పనిని నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేసేలా ఈ ప్రణాళికలు ఉండాలన్నారు. ఈ మేరకు యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాస్కి నిధులకు అనుమతుల స్టేటస్ గురించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ అంశంపై తక్షణం ఆర్థిక శాఖతో చర్చించాలని పవన్ ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంకు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలి. మనం ప్రయాణం చేసే మార్గంలో రోడ్డు ఉందా? లేదా? ఉంటే ఎలా ఉంది? అనే వివరాలు ప్రజల చేతిలో అందుబాటులో ఉండే వ్యవస్థను తీసుకురావాలి. అసలు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని రహదారులు ఉన్నాయి అవి ఎలా ఉన్నాయి అనే వివరాలు కూడా ప్రతి ఒక్కరికీ తెలియాలి. కొత్త రహదారి నిర్మిస్తే అందుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులోకి రావాలి" అని సూచించారు. "క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకొని, రహదారులను మెరుగుపరచుకునేలా ఈ టెక్నాలజీ ఉండాలి. ఈ విధంగా జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టంను త్వరితగతిన అభివృద్ధి చేయండి. అధునాతన సాంకేతికత సాయంతో అటువంటి వ్యవస్థకు రూపకల్పన చేయండి. 48 గంటల్లో దీనికి సంబంధించి ఒక స్పష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం కావాలి. ఒక వర్కింగ్ గ్రూప్ రూపొందించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందులో పొందుపరచాలి. ఈ అంశంలో ఆర్టీజీఎస్, ఇంజినీరింగ్ విభాగం అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలి. అడవి తల్లి బాటను పైలెట్ ప్రాజెక్ట్?గా ఎంచుకుని ఈ వ్యవస్థకు అనుసంధానించండి. తద్వారా ఎప్పటికప్పుడు గిరిజన గ్రామాల్లో జరుగుతున్న పనుల పరోగతిని పరిశీలించే అవకాశం ఉంటుంది. ఏ పని చేసినా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశం" అని పవన్ కల్యాణ్ అన్నారు. అడవి తల్లిబాట పట్ల అలసత్వం వద్దు: గిరిజన గ్రామాల్లో చేపట్టిన అడవి తల్లిబాట పనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని పవన్ కల్యాణ్ అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని, పక్కా ప్రణాళికతో అన్నింటినీ అధిగమించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పీఎం జన్మన్ పథకం కింద వచ్చే నిధులతోపాటు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం సాయం మొత్తం కలిపి 1,158 కోట్ల రూపాయలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మొత్తం 761 గిరిజన గ్రామాలను అనుసంధానిస్తూ 662 రహదారులు నిర్మించాలన్న సంకల్పంతో పనులు ప్రారంభించామని తెలిపారు. అడవి తల్లిబాట పనులను వేగవంతం చేయాలని, ఎక్కడైనా అటవీ శాఖతోగాని, ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించుకునేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించాలన్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, మన్యం జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ఏదైనా సమస్య ఉంటే దాన్ని తక్షణం పరిష్కరించి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని పవన్ సూచించారు. పల్లె పండగ 2.0ని పట్టాలెక్కిద్దాం: పల్లె పండగ 2.0 కోసం సాస్కి నిధులు వినియోగించుకోవడంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఆర్థిక శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలని పవన్ అన్నారు. తక్షణం పల్లె పండగ 2.0ని పట్టాలెక్కించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రూ. 2,123 కోట్ల సాస్కి నిధులతో పల్లెల్లో 4007 కిలోమీటర్ల మేర రహదారులు, గోకులాలు, మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు. త్వరలో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి: పల్లెల్లో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో జల్ జీవన్ మినష్ పనులు ముందుకు తీసుకువెళ్తున్నామని పవన్ అన్నారు. ప్రస్తుతం చిత్తూరు, ప్రకాశం, పల్నాడు, ఉభయ గోదావరి జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల్లో నాణ్యతా ప్రమాణాలు పక్కాగా అమలు చేయాలని, నీటి నాణ్యత పక్కగా ఉండాలని సూచించారు. అదే అందరి ప్రథమ బాధ్యత కావాలన్నారు. నవంబర్ మూడో వారం నుంచి జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పురోగతిపై దృష్టి సారించాలని నిర్ణయించామన్న పవన్, 17వ తేదీ తర్వాత క్షేత్ర స్థాయిలో పర్యటించి జల్ జీవన్ మిషన్ పనుల్లో పురోగతి, ఇప్పటికే ప్రజలకు అందుబాటులో ఉన్న నీటి సరఫరా వ్యవస్థల వద్ద నీటి నాణ్యతను స్వయంగా పరిశీలన చేస్తానన్నారు. గ్రామీణ ప్రజలకు అందించే మౌలిక వసతుల్లో రోడ్లు, తాగు నీటికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. మార్చినాటికి కోటి మందికి స్వమిత్వ యాజమాన్య హక్కు పత్రాలు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆస్తులకు యాజమాన్య హక్కులు కల్పించే స్వమిత్వ పథకం ద్వారా వచ్చే మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి ప్రాపర్టీ కార్డులు అందజేసే విధంగా ముందుకు వెళ్లాలని పవన్ ఆదేశించారు. స్వమిత్వ మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే 613 గ్రామాల్లో సర్వే పూర్తి చేసి 5.18 లక్షల మందికి యాజమాన్య పత్రాలు అందించేందుకు సిద్ధం చేసినట్టు అధికారులు తెలిపారు. రెండో విడత మరో 5 వేల 847 గ్రామాల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఈ నెలాఖరుకి మరో 45.66 లక్షల మందికి వారి యాజమాన్య హక్కు పత్రాలు సిద్ధం చేస్తామన్నారు. డిసెంబర్ నుంచి మూడో విడత ప్రారంభించి మిగిలిన గ్రామాల్లో సర్వే పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు నిర్దేశించామని తెలిపారు. అందుకోసం సర్వే విభాగం గ్రామ సర్వేయర్ల సేవలను పంచాయతీరాజ్ శాఖకు కేటాయించే ఏర్పాటు చేయాలని పవన్ సూచించారు. పంచాయతీరాజ్ శాఖ, సర్వే శాఖతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్లు స్వమిత్వ సర్వేను నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయి పర్యటనల్లో భాగంగా స్వమిత్వ పథకం కింద నిర్వహిస్తున్న సర్వేలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజల అభిప్రాయం సేకరిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీ సర్వే, గత ముఖ్యమంత్రి ఫొటోతో ఉన్న పాసు పుస్తకాల కారణంగా ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారని, కూటమి ప్రభుత్వంలో అలాంటి తప్పులకు తావుండదని పవన్ తెలిపారు. రీ సర్వే తర్వాత ఎవరి భూములు వారికి అప్పగిస్తూ ప్రాపర్టీ కార్డులు ఇస్తామని, రాజ ముద్రతో కూడిన కార్డులు అందిస్తామని పవన్ తెలిపారు. ఈ ప్రాపర్టీ కార్డులు వచ్చిన తర్వాత ఆయా స్థలాలు అమ్ముకునేందుకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం వినియోగించుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు.

# లాలూ, సోనియాకు కుమారుల భవిష్యత్ గురించే ఆలోచన



**మొదటిపేజీ తరువాయి** - నిర్వహించిన సభల్లో పాల్గొన్న ఆయన, ఆర్జేడీ, కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "మేము గెలిస్తే కొత్త శాఖను ఏర్పాటు చేసి బిహార్‌ను వరదలు రాకుండా కాపాడేలా చర్యలు తీసుకుంటాం. అదే లాలూ కుమారుడు గెలిస్తే ఆయన అపహరణ (కిడ్నాప్?) శాఖను తెరుస్తారు. గత 10 ఏళ్లలో మోదీ అనేక రోడ్లు, వంతెనలు, ఇథనాల్?, చక్కెర పరిశ్రమలను తీసుకువచ్చారు. మాకు వచ్చే ఐదేళ్లు అవకాశం ఇస్తే బిహార్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మారుస్తాం. మళ్లీ ఆ జంగిల్ రాజ్ పాలనను రాష్ట్రంలో అనుమతించకూడదు. బిహార్‌లో తొలి దశ ఎన్నికలు గురువారం ముగిశాయి. ఇందులో లాలూ - రాహుల్ పార్టీ తడుచుపెట్టుకుపోతుంది. అలాగే జమయిలో కూడా వారు ఖాతా తెరవకూడదు. జిల్లాలోని నాలుగు సీట్లు ఎన్డీఏ అకౌంట్‌లో పడాలి. ఇటీవలె లాలూ కుమారుడిని ఎవరో దేశంలో ఏ ముఖ్యమంత్రి మీకు ఇష్టమని అడిగారు. దీనికి బదులిస్తూ ఆయన డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. ఆయన పార్టీ డీఎంకే బిహారీలను బీడీలతో పోల్చింది. వారంతా బిహారీలను అవమానిస్తూనే ఉంటారు. ఇంకా ఆయన పార్టీ సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడంతో పాటు రామ మందిర నిర్మాణాన్ని అడ్డుకుంది."లాలూ, సోనియాకు కుమారుల భవిష్యత్ గురించి ఆలోచన'ప్రతిపక్ష నేతలకు బిహార్ అభివృద్ధిపై ఎలాంటి అజెండా లేదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం ఆరోపించారు. ఆర్జేడీ, కాంగ్రెస్ వారి పాలనలో పేద ప్రజల కోసం ఎలాంటి పనులు చేయలేదని విమర్శించారు. లాలూ ప్రసాద్ యాదవ్?, సోనియా గాంధీ వారి కుమారుల భవిష్యత్ గురించి తప్ప బిహార్ అభివృద్ధిపై ఆలోచన చేయరని ఎద్దేవా చేశారు. 'దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకు నరేంద్ర మోదీ పనిచేస్తున్నారు. కానీ అంతకముందు మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ, లాలూ ప్రసాద్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతిరోజు పాకిస్థాన్‌ను నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేసేవారు. అప్పటి ప్రధానికి ఉగ్రవాదంపై ప్రతి స్పందించేందుకు కూడా ధైర్యం లేదు. కానీ మా ప్రభుత్వం ఉరి, పుల్వామా దాడులు జరిగినప్పుడు సర్జికల్?, ఎయిర్ స్ట్రైక్?లు నిర్వహించి హెచ్చరించాం. ఇక మూడో సారి పహల్గాం దాడి జరిగిన 22 రోజుల్లో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్‌కు గట్టి కౌంటర్ ఇచ్చింది." అని అమిత్ షా అన్నారు.

# రూ.లక్ష కోట్లకు ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా ఆర్జేడీ నేతలకు తెలియదు



**మొదటిపేజీ తరువాయి** - నీతీశ్‌కుమార్ ప్రభుత్వం పనిచేయకుండా గత సర్కార్ అడ్డుకుందని విమర్శించారు. నరేంద్ర-నీతీశ్ ట్రాక్ రికార్డ్‌పై బిహార్ ప్రజలకు నమ్మకం ఉందనే విషయం తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో ఓటింగ్?తో అర్థమవుతుందని అభిప్రాయపడ్డారు. సీఎం నీతీశ్ కుమార్ నేతృత్వంలోనే బిహార్‌లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. "మోదీ- నీతీశ్ ట్రాక్ రికార్డులపై బిహార్ ప్రజలకు నమ్మకం ఉంది. నేను హామీ ఇచ్చిన పనులన్నీ పూర్తి చేస్తాను. 500 ఏళ్లుగా అన్యాయానికి గురవుతున్న అయోధ్యలో ఈరోజు రామమందిరం నిర్మాణం పూర్తి అయ్యింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. బిహార్ గడ్డపై నిలబడి పహల్గాం ఉగ్రదాడి కారకులను శిక్షిస్తామని చెప్పాను. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్‌తో ఏం జరిగిందో మీ అందరికీ తెలుసు. ఆర్జేడీ అసత్య వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది. ఆ పార్టీ హామీలపై కాంగ్రెస్‌కే నమ్మకం లేదు. అందువల్ల ఆర్జేడీ ఎన్నికల ప్రణాళిక గురించి కాంగ్రెస్ మాట్లాడమే లేదు. మీకు తెలుసా ఈ 11 ఏళ్లలో సైనిక కుటుంబాలకు ఎన్ని డబ్బులు అందాయో అంచనా వేయగలరా వన్ ర్యాంక్ వన్ పింఛన్ ద్వారా లక్ష కోట్లు ఇచ్చాం. ఆర్జేడీ నేతలకు ఒకటి తర్వాత ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా అర్థంకాదు. కానీ కాంగ్రెస్, ఆర్జేడీ నేతలు రూ. 500 కోట్లు మాత్రమే ఇచ్చామని అసత్యాలు చెబుతున్నారు." "బిహార్ కాంగ్రెస్ అధ్యక్షుడిని ఆర్జేడీ అవమానించింది. గత 35-40 ఏళ్లలో గెలవని స్థానాలను కాంగ్రెస్‌కు కేటాయించింది. పాయింట్ బ్లాంక్‌లో గన్ పెట్టి సీఎం పదవిని లాలు పార్టీ తస్కరించింది. ఇప్పుడు కూడా అనేక స్థానాల్లో కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీ పోటీ పడుతున్నాయి. వారి సహచరులు వారే వెన్నుపోటు పొడుస్తున్నారు. అలాంటి వారు మీకు మంచి చేస్తారా కాంగ్రెస్?, ఆర్జేడీ కేవలం అవమానం, వేధింపులతోనే రాజకీయం చేస్తుంది. కాంగ్రెస్ రాజ కుటుంబం ఛాతి మైయా పూజను డ్రామా అన్నారు. మహా కుంభమేళాను అనవసరమని చెప్పారు. మనం చేసే ప్రతీ పండగలతో వారు ఇబ్బందులకు గురవుతారు. మన విశ్వాసాలను ఈ రాజకుంటుంబీకులు అవమానిస్తూనే ఉంటారు. ఇలాంటి వారికి నవంబర్ 11న జరిగే పోలింగ్?లో మీ ఓటుతో గట్టి బదులు చెప్పాలి. ఇప్పటికే కాంగ్రెస్ ఓటమికి కారణాల కోసం వెతుకులాడుతోంది. అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

# ఎన్నికల చోరీల ద్వారా మోదీ ప్రధాని అయ్యారు



**మొదటిపేజీ తరువాయి** - నరేంద్ర మోదీ ఎన్నికల చోరీలతో ప్రధానమంత్రి పదవిలోకి వచ్చారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ వ్యవస్థీకృతంగా ఎన్నికల చోరీలకు పాల్పడుతోందని, ఈ నిజాన్ని దేశ యువత (జెన్ జీ) ముందు ఆధారాలతో సహా ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన 'హెచ్-ఫైల్స్' మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడుతూ, "మా దగ్గర చాలా ఆధారాలున్నాయి. ఈ ప్రక్రియను మేం కొనసాగిస్తాం. నరేంద్ర మోదీ ఎన్నికలను ఎలా దొంగిలించి ప్రధాని అయ్యారో జెన్ జీ యువతకు స్పష్టంగా వివరిస్తాం. బీజేపీ ఎన్నికలను దొంగిలిస్తోంది. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు" అని తీవ్రంగా విమర్శించారు. నకిలీ ఓట్లు, ఓటర్ల జాబితాలో నకిలీ ఫొటోలు వంటి అంశాలపై తాను చేసిన ఆరోపణలకు ఎన్నికల సంఘం (ఈసీ) నుంచి ఎలాంటి స్పందన రాలేదని రాహుల్ అన్నారు. బీజేపీ ఈసీని వెనకేసుకొస్తోందని, కానీ తాము చేసిన ఆరోపణలను మాత్రం ఖండించడం లేదని ఆయన పేర్కొన్నారు. తాము చూపుతున్న ఆధారాలన్నీ ఈసీ నుంచి సేకరించినవే అని తెలిపారు. ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన లారిస్సా నెరీ అనే మహిళ ఫొటోను చేర్చడం ఒక చిన్న ఉదాహరణ మాత్రమేనని రాహుల్ అన్నారు. "అసలు సమస్య నరేంద్ర మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘం కలిసి రాజ్యాంగంపై దాడి చేస్తుండటం. ఒకే వ్యక్తి బహుళ ఓట్లు వేయడం, ఒకే బూత్‌లో ఒక మహిళకు 200 ఫొటోలు ఉండటం వంటివి జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, గుజరాత్‌లలో ఇది జరిగింది. ఇప్పుడు బీహార్‌లోనూ అదే చేయబోతున్నారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో బ్రెజిల్ మహిళ లారిస్సా నెరీ కూడా ఒక వీడియో ద్వారా స్పందించారు. "భారత్‌లో ఎన్నికల కోసం ఎవరో నా పాత ఫొటోను వాడుకుంటున్నారు. అది నేను 18-20 ఏళ్ల వయసులో ఉన్నప్పటి ఫొటో. నన్ను భారతీయురాలిగా చూపి ప్రజలను మోసం చేస్తున్నారు" అని ఆమె తన వీడియోలో పేర్కొన్నారు.


తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 08-11 - 2025

# వేములవాడలో నిరుపేద చిన్నారులకు ఏఎస్పీ శేషాద్రిణి రెడ్డి చేతుల మీదుగా గౌన్ల పంపిణీ



**వేములవాడ, నవంబర్ 7 (తెలంగాణ సేన) :** నిరుపేద చిన్నారులకు, ఆనందాన్ని పంచాలనే గొప్ప సంకల్పంతో వేములవాడ పట్టణంలో ఓ అద్భుతమైన కార్యక్రమం నిర్వహించారు.వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి బెడ బుడగ జంగాల కాలనీలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు శుక్రవారం శాలువాలతో ప్రత్యేకంగా కుట్టించిన గౌన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిణి రెడ్డి స్వయంగా చిన్నారులకు అందజేశారు.పేద కుటుంబాల పిల్లలకు కొత్త దుస్తులు అందించాలనే సదుద్దేశంతో ఈ గౌన్లను తయారు చేయించి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే ఏపీ శేషాద్రిణి రెడ్డి సేవా దాతృత్వం పై హర్షం వ్యక్తం అవుతుంది. ఈ పంపిణీ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ కూడా పాల్గొని ఇలాంటి సహాయక కార్యక్రమాలు మరికొందరికి ప్రేరణగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంపై బెడ బుడగ జంగాల కాలనీ వాసులు, నిరుపేద కుటుంబాలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రబింద్ర పాఠశాలలో సామూహిక జాతీయ గీతం ఆలాపన



**ముధోల్: నవంబర్07:తెలంగాణ సేన న్యూస్:** జాతీయ గేయం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ముధోల్ మండల కేంద్రంలోని రబింద్ర పాఠశాలలో సామూహిక వందేమాతరం గీతాలపన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. వందేమాతరం గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, దేశాభిమానానికి ప్రతీక అని అన్నారు. జాతీయ గితాలపన వేడుకలు ప్రతీ భారతీయునిలో దేశ భక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవ భావం పెంపొందించాలని,దేశ నిర్మాణంలో ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

## తహసిల్దార్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన



**చండూరు నవంబర్ 7(తెలంగాణ సేన):** వందేమాతరం గీతం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చండూరు తహసిల్దార్ కార్యాలయంలో వందేమాతర గీతాలాపన జరిగింది. కార్యాలయంలో అధికారులు సిబ్బంది కలిసి వందేమాతర గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ తహసిల్దార్ చంద్రశేఖర్, బంకిం చంద్ర చట్టర్జి స్ఫూర్తిని వివరించారు. దేశభక్తిని చాటుతూ జరిగిన కార్యక్రమంలో మురళి కృష్ణ, ప్రసన్న,శ్రీజన్,పాల్గొన్నారు అదేవిధంగా చండూరు మున్సిపల్ ఆఫీస్ లో ఎల్ మల్లేశం ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో,ఆర్డిఓ ఆఫీసులో, తదిత ప్రభుత్వ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గోశాలకు గోమాతను విరాళంగా అందించిన భక్తుడు.



**తెలంగాణ సేన నవంబర్ 07 ( బాసర ప్రతినిధి)** నిర్మల్ జిల్లా :- బాసరలోని శ్రీకృష్ణ దేవాలయానికి గ్రామానికి చెందిన బైశెట్టి వార్ ముత్తన్న తను పెంచుకున్న సుమారు 30 వేల రూపాయల విలువ గల ఒక ఆవును గోశాలకు ఉచితంగా అందజేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు భూమన్న యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదలను అందజేసి ఆశీర్వాదించారు. అనంతరం దాత కుటుంబ సభ్యులు ఆవును గోశాలకు అప్పచెప్పాడు.

# ఆర్‌జెఆర్ మరణానికి కారణం కాంగ్రెస్ పార్టీ

### మాజీ మంత్రి హరీశ్ రావు




**తెలంగాణ సేన న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నించడం వల్లే ఈ కాంగ్రెస్ మంత్రులు పరుగులు పెడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమాజిగూడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "పీజేఆర్‌కి మంత్రి పదవి ఇవ్వకుండా ఇబ్బంది పెట్టి, ఆయన మరణానికి కారణం అయిందే కాంగ్రెస్ పార్టీ" అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు సమీపిస్తున్నా యనే కారణంగా కాంగ్రెస్ నాయకులకు ఇప్పుడు పీజేఆర్ గుర్తొస్తుందని, మైనార్టీలకు మంత్రి పదవి ఇవ్వాలని సోయి వస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. హరీశ్ రావు మాట్లాడుతూ, "ప్రజలు కాంగ్రెస్ నాటకాలను అర్థం చేసుకున్నారు. తెలంగాణకు న్యాయం చేయాలంటే, కారు గుర్తుకే ఓటు వేయాలి" అని పిలుపునిచ్చారు.

# పాలిటెక్నిక్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్...







**వేములవాడ, నవంబర్ 7 (తెలంగాణ సేన) :**వేములవాడ పట్టణ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వీర ప్రసాద్ గారు ఆధ్వర్యంలో, వేములవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ ఈరోజు నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో సిఐ గారు విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, విద్యార్థి జీవితంపై దాని ప్రభావం మరియు సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించే విధానం గురించి వివరించారు. ర్యాగింగ్ నేరపూరిత చర్య అని, దానిలో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ గారు, ఫ్యాకల్టీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రా రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష

### సీఎంఆర్ డెలివరీ, బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలి

### అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 7 (తెలంగాణ సేన) :**రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ ఆదేశించారు. సీఎంఆర్ సరఫరా, ఖరీఫ్ సీజన్ ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారెంటీ తదితర అంశాలపై జిల్లాలోని రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని రా రైస్ మిల్లులవారిగా కేటాయించిన ధాన్యం, ఎఫ్సీఐకి ఇచ్చిన బియ్యం వివరాలపై సమీక్ష చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీటీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంపై దృష్టి సారించి.. ముందుకు వెళ్లాలి

### మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి

### మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్






**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 7 (తెలంగాణ సేన) :** యువత ఒక లక్ష్యాన్ని నిర్ణయించి, ముందుకు సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని 29వ జాతీయ యువజనోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజనో త్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. విద్యార్థులు, యువత స్వామి వివేకానందుని సందేశాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్ మీడియాను అవసరం మేరకు వాడాలని సూచించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలల యువతీ యువకులు, కళాకారులు, వివిధ కళా బృందాలు పాల్గొన్నాయి. జానపద నృత్యాలు బృందం, జానపద గేయాలు జానపద గేయాలు బృందం, కథా రచన, పద్య రచన, కవిత్వం, చిత్రలేఖనం, వక్తృత్వం పోటీ నూతన ఆవిష్కరణలు ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళ వంటి పోటీలు నిర్వహించగా, దాదాపు 400 మంది యువతీ యువకులు, కళాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ చరిత్రలో అక్టోబర్ విప్లవం స్ఫూర్తిదాయకం

### మానవ అభివృద్ధికి మతోన్మాదం ఫాసిజం ఎంతో ప్రమాదకరం

### రష్యన్ విప్లవ వార్షికోత్సవ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు ప్రత్యామ్నాయ సమ సమాజాన్ని ఆచరణలో నిరూపించిన రష్యన్ అక్టోబర్ విప్లవం ప్రపంచ చరిత్రలో ఎంతో ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో మతోన్మాదం యుద్ధోన్మాదం ఫాసిజంకు వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శుక్రవారం ఎంసిపిఐ(యు) నగర కమిటీ ఆధ్వర్యంలో రష్యన్ అక్టోబర్ విప్లవ 108వ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద పాసిజం కు వ్యతిరేకంగా కామ్రేడ్ ఎగ్గెని మల్లికార్జున్ అధ్యక్షతన వరంగల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దాపురం రమేష్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద దోపిడీ విధానాలకు నిరంకుశత్వ, నియంతృత్వ పాలనలకు ప్రత్యామ్నాయంగా కార్మిక రాజ్యాన్ని స్థాపించి శ్రామికులకు అండగా నిలిచిన రష్యన్ విప్లవం ప్రపంచ మానవాళికి దిశా నిర్దేశం చేసిందని అన్నారు. సమాజ అభివృద్ధిలో కీలక భూమిక పోషించే భూ పంపిణీ, కార్మిక, మహిళా హక్కులను సంపదలను అందరికీ సమానంగా దక్కేలా చేసి సమ సమాజం వైపు అడుగులు వేసి వేగుచుక్కలా నిలిచిందని అన్నారు. వివిధ ప్రాంతాలుగా విడిపోయి ఉన్న రష్యాను ఐక్యం చేసి శాంతిని నెలకొల్పి సోషలిస్టు రష్యాగా ఏర్పడి ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో ప్రపంచంలో పెరిగిపోతున్న యుద్ధోన్మాదానికి సామ్రాజ్యవాద నియతృత్వానికి మతోన్మాద దోపిడీ పద్ధతులకు వ్యతిరేకంగా శ్రామికులంతా ఐక్యంగా ఎర్ర జెండా పట్టుకుని పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దేశంలోని పెట్టుబడుదారి మతోన్మాద దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యంగా నిలబడి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరిచే విధంగా కృషి జరగాలని ఎం సి పి ఐ (యు) ప్రయత్నిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో దారులు చీలి ఉన్న కమ్యూనిస్టులను ఒక్కటి చేసేందుకు దేశంలోని కొన్ని కమ్యూనిస్టు పార్టీలతో చర్చలు జరిపి వర్గ సామాజిక జెమిలి పోరాటాలను ఉధృతం చేసేందుకు కార్యాచరణ రూపొందించిందని అన్నారు. అందులో భాగంగానే ఈనెల 7వ తేదీ నుండి 17 వరకు అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద దోపిడీ విధానాలను నిరసిస్తూ సభలు సమావేశాలు జరుపుతున్నట్లు రమేష్ తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, ఏరియా కార్యదర్శులు గణిపాక ఓదేలు, మహమ్మద్ మెహబూబ్ పాషా, పరిమళ, గోవర్ధన్, రాజు నగర నాయకులు మాలి ప్రభాకర్, మాలోత్ ప్రత్యూష, తాటికాయల రత్నం, సింగారపు దాస్, పోలేపాక రవీందర్, కలకోటి శ్యామ్, సునీత, దామెర రమేష్ లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ విష్ణు దేవ్ వర్మ, చేతులు మీదిగా


### మోడెం క్రాంతి కి గోల్డ్ మెడల్ ప్రదానం



**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన నవంబర్ 7:** క్రాంతి రణదేవ్ కు అభినందనలు ! చిన్న గూడూర్ మోడెం వెంకన్న %ఙ% గాడి పల్లి విజయల కుమారుడు క్రాంతి రణదేవ్ కు శుక్రవారం రోజున కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ కాన్వకేషన్ వార్షికోత్సవంలో ఎంఏ సోషియాలజీ లో కాలేజీ టాపర్గా వచ్చి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ విష్ణు దేవ్ వర్మ, విసి ఉమేష్ కుమార్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్న క్రాంతి రణదేవుకు అభినందనలు. పాఠశాల విద్య ఖమ్మంలో బేబీ మూన్, మౌంట్ ఫోర్ట్, త్రివేణి హై స్కూల్, ఇంటర్మీడియట్ ఖమ్మం శ్రీ చైతన్య కాలేజ్, బీటెక్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కాలేజ్ హైదరాబాద్, ,లా అంబేద్కర్ యూనివర్సిటీ హైదరాబాద్, పీజీ శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ లో చదివి యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా యూనివర్సిటీలో ఉన్న అనేక సమస్యలపై స్పందించి విద్యార్థులను ఏకం చేసి చైతన్యాన్ని తీసుకువచ్చారు అంతేకాకుండా అదే యూనివర్సిటీ విద్యార్థి చలు పూరి రవళిని ప్రేమ వివాహం (స్టేజ్ మ్యారేజ్) చేసుకొన్నాడు. శుక్రవారం రోజున గోల్డ్ మెడల్ అందుకున్న క్రాంతికి బంధువులు మెడం బిక్షం,రవి ,మెంచు సందీప్ . సంధ్య, గాడిపెల్లి.శ్రీను,రవి,సోమన్న, అనిల్,స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

# అనుమానస్పద దొంగల పట్టివేత

### వివరాలు వెల్లడించిన ముధోల్ ఎస్సై పెర్సిస్




**ముధోల్:నవంబర్ 07:తెలంగాణ సేన న్యూస్.:** మండల కేంద్రమైన ముధోల్ లోని కొత్త బస్టాండ్ సమీపాన గురువారం అర్ధ రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు అనుమానస్పదంగా ఆటోలో తిరుగుతున్న వ్యక్తులను అదుపులో తీసుకున్నట్లు ఎస్సై బిట్ల పెర్సెస్ శుక్రవారం తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం అనుమానాస్పద వ్యక్తులు(దొంగలు) ఆటోలో కనిపించగా కుతిజ బేగం, అర్బజ్ ఖాన్,షేక్ ఆల్బమ్, సోహెల్ ఖాన్, ఆర్మన్ ఖాన్, సిద్ధిక్ ఖాన్ లుగా గుర్తించారు. ఆటో మరణాయుధాలు తనిఖీ చేయగా రాడ్, సుత్తి,రాడ్ లు లభించినవి, ఐదు రోజుల క్రితం ముధోల్ కు వచ్చి తాళం వేసిన ఇండ్ల ను గుర్తించి దొంగ తనం ముందస్తుగా నిర్ణయించుకున్నారు. దీంతో వారిపై అనుమానం రావడంతో ఏఎస్సై గంగాధర్ తనిఖీలు నిర్వహించగా ఈ విషయం బయటపడింది. అనుమానాస్పద వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు.

## వందేమాతరం గేయానికి 150 ఏళ్ళు



**ముధోల్:07నవంబర్(తెలంగాణ సేన న్యూస్):** స్వాతంత్ర ఉద్యమంలో కోట్లాది మంది భారతీయులను ఏకతాటిగా నడిపించిన వందేమాతరం గేయానికి శుక్రవారం తో 150 సంవత్సరాలు పూర్తి కావడంతో.. మండల కేంద్రమైన ముధోల్ లో బీసీ జేఏసీ నాయకులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ మండల అధ్యక్షులు బోయిడి అనిల్ మాట్లాడుతూ..వందేమాతరం గేయాన్ని బంకించంద్ర చటర్జీ రచించా రని తెలియజేశారు. పాఠశాలలో వందేమాతరం గేయాలు తప్పనిసరిగా విద్యార్థులు ఆలపించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో బీసీ జేఏసీ ముధోల్ మండల ఉపాధ్యక్షులు గడ్డం సుభాష్ మాజీ ఎంపిటిసి దేవోజి భూమేష్, వీడిసి ఉపాధ్యక్షులు పల్లె నాగేష్, డాక్టర్ దుర్గాప్రసాద్,ఇడపొల్ల లస్మన్న, మాధవరావు పటేల్, భాస్కరోళ్ల లవన్, శ్రీనివాస్ చారి, సారథి రాంకి, పవన్ పటేల్, ఓం ప్రకాష్, గడ్డం సురేష్, సంగొల్ల శ్రీనివాస్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది

## వందేమాతరం ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన



**తెలంగాణ సేన నవంబర్ 07 ( బాసర ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా :- బాసర మండల కేంద్రంలోని హంస వాహిణి ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం వందేమాతరం గీతం రచించి ఒక 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వినూత్నంగా తమ ప్రదర్శన ఇచ్చారు. పాఠశాల ప్రాంగణంలో వందేమాతరం ఆకారంతో పాటు 150వ ఆకారంలో ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.అంతకుముందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు వందేమాతరం గీతాలాపన నిర్వహించారు. స్వాతంత్రోద్యమ సంగ్రామంలో వందేమాతరం గీత విశిష్టత గూర్చి వివరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సామూహిక వందేమాతరం గేయం ఆలాపన




**బైంసా:నవంబర్ 07: తెలంగాణ సేన న్యూస్. :** బైంసా: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వందేమాతరం గీతం 150 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం సామూహిక వందే మాతరం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం, కలెక్టర్ ఆదేశాల మేరకు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది దేశభక్తితో నిండిన ఈ గేయాన్ని ఏకస్వరంగా ఆలపించారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ రఘునాథ్.. వందేమాతరం గేయం యొక్క రచన చరిత్ర, భారత స్వాతంత్ర్య పోరాటంలో గేయం పోషించిన పాత్ర, జాతి ఏకతను పెంపొందించిన ప్రాముఖ్యత పై అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. వందేమాతరం గేయం రచయిత బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ గురించి వివరించి, "ఈ గేయం ప్రతి భారతీయుడిలో దేశభక్తి జ్వాలను రగిలించే శక్తి కలిగినది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. జే భీమ్రావు, డాక్టర్ పి. గంగారెడ్డి, యు. రవికుమార్, డాక్టర్ శంకర్, జి.సుధాకర్, డాక్టర్ జే. ఓం ప్రకాష్, డాక్టర్ సంతోష్ కుమార్. డాక్టర్ నహీదా,డా.కల్పన, రాజయ్య, రామ్మోహన్ శ్రావణ్య, ఉజ్మా, అర్షియా, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగభూషణ విద్యాలయంలో సామూహిక జాతీయ గీతం ఆలాపన



**బాసర, నవంబర్07:తెలంగాణ సేన న్యూస్. :** జాతీయ గేయం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బాసర మండల కేంద్రంలోని నాగభూషణ విద్యాలయంలో సామూహిక వందేమాతరం గీతాలపన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాబురావు మాట్లాడుతూ.. వందేమాతరం గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, దేశాభిమానానికి ప్రతీక అని అన్నారు. జాతీయ గితాలపన వేడుకలు ప్రతీ భారతీయునిలో దేశ భక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవ భావం పెంపొందించాలని,దేశ నిర్మాణంలో ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు

## "వందేమాతరం" సామూహిక గీతాలాపన





**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన నవంబర్ 07 :** మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ వందే మాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగింది, కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్‌లి, జిల్లా అధికారులు, అన్ని విభాగాల సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్,లి గీతాన్ని ఆలపించారు,ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి, హార్టికల్చర్ అధికారి మరియన్నా, బిసి, ఎస్సీ ,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, డీఎంసివిల్ సప్లై కృష్ణవేణి, మైన్స్ ఏడి వెంకటరమణ, టీఎన్జీవోస్ జేఏసీ చైర్మన్ వడ్డబోయిన శ్రీనివాస్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మెప్మా విజయ, విజయ కుమారి, మురళి, ఆర్.శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కొప్పు ప్రసాద్, సక్కుబాయి, కిషోర్, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు

## నిజాయితీని చాటుకుంటున్న ఆలయ ఉద్యోగులు





**తెలంగాణ సేన నవంబర్ 07 ( బాసర ప్రతినిధి) :** నిర్మల్ జిల్లా :- పవిత్రమైన పుణ్యక్షేత్రం బాసర హైదరాబాద్, మరియు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కు చెందిన ఇద్దరు వేరువేరు భక్తులు కుటుంబ సమేతంగా సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో ఆలయం వద్ద మహారాష్ట్రకు చెందిన భక్తురాలు సావిత్ర భాయి మొబైల్ తో పాటు 1000 రూపాయల నగదు,హ్యాండ్ బ్యాగ్ ను మర్చిపోగా, హైదరాబాద్ చెందిన ప్రవీణ్ మరో భక్తుడు అక్షరాభ్యాస మండపంలో విలువైన తన గోల్డ్ రింగ్ ను పోగొట్టుకున్నారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఆలయ వాగ్దేవి సొసైటీ సిబ్బంది. రాజు, హోంగార్డులు ఇందల్ నారాయణ వెతికి తీసుకొని నిజాయితీతో ఆలయ ఇన్స్పెక్టర్ సురేష్ కు అందజేసి తిరిగి వెళ్లిన భక్తులను పిలిపించి భక్తులకు అప్పచెప్పారు.వీరిని భక్తులతో పాటు ఆలయ ఉన్నతాధికారులు వీరిని అభినందించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
శనివారం 08-11 - 2025

## పిట్టల మల్లయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్




**తెలంగాణ సేన :** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల మల్లయ్య ముదిరాజ్ అనారోగ్యంతో మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మరియు తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మల్లయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, నల్లబెల్లి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పాండవుల రాంబాబు ముదిరాజ్, మాజీ యంపిటిసి జన్ను జయరావ్, బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు నాగెల్లి శ్రీనివాస్, డ్యాగల రామ్ చరణ్ సాయి, పాండవుల సుభాష్, పాండవుల వెంకటేశ్వర్లు, గొర్రె ప్రభాకర్, ముత్యాల కమల్, పిట్టల రమేష్, హరీష్, యశ్వంత్ లు పూలు వేసి నివాళులు అర్పించారు.

## అండర్ 17 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన జెడ్పిహెచ్ఎస్ పోగుళ్ల పల్లి విద్యార్థిని రెడ్డబోయిన హర్షిత



**కొత్తగూడ తెలంగాణ సేన :** తేది –: 06. 11 .2025 రోజున ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ములుగు జిల్లాలోని పాలంపేటలో జరిగినాయి .ఈ పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్. పోగుల్లపల్లి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని రెడ్డబోయిన . హర్షిత మహబూబాబాద్ జిల్లా జట్టు తరపున పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచినందున రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనది. ఈ పోటీలు తేదీ 8, 9, 10 నవంబర్ మాసంలో పినపాక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగబోతున్న అండర్ 17 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు విద్యార్థిని ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నెల్లుట్ల.భాస్కర్ , ఎం సుమన్, డి. సుధాకర్ ,ఏం .రాజ్ కుమార్, ఎండి పాషా మియా వి .నరసయ్య ఓ. సాంబయ్య, ఏ .వసంత, జమ్మేలాల్, బి. శ్రీలత, వి .మాధవి మరియు వి .మదన్మోహన్ తదితరులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వంగపల్లి ఆంజనేయస్వామి



**తెలంగాణసేన :** యాదగిరిగుట్ట బోనగిరి జిల్లా కాచారం శ్రీ వాసవి, రేణుక ఎల్లమ్మ, బసవ లింగేశ్వర స్వామి దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నూతన వధూవరులు మణిదీపక్ వర్షిత వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి యాదగిరిగుట్ట లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సరాబు లక్ష్మణ్ జ్యోతి దంపతులు సరాబు విజయలక్ష్మి కృష్ణమూర్తి దంపతులు, శ్రీధర్ శ్రీభవాని దంపతులు తదితరులు పాల్గొన్నారు

## మిడ్జిల్ లో వందేమాతరం గీతాలాపన విజయవంతం




**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్ :**వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పీ.రాజు భారత మాత చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా వందేమాతరం గీతాలాపన నిర్వహించారు, ఈ సందర్భ, పలువురు నేతలు మాట్లాడుతూ భారత దేశం విదేశీ కబంధ హస్తాల నుండి విముక్తి కోసం దేశ ప్రజలను జాగృతం చేసే విధంగా దాదాపు 150 సంవత్సరాల క్రితం బంకిన్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం దేశ ప్రజలలో దేశభక్తిని పెంపొందించిందని నాటిస్ఫూర్తిని కొనసాగింపుగా వందేమాతరం గీతాలాపన నిర్వహించడం జరిగిందని, జాతీయ గీతం స్ఫూర్తిగా సమైక్యత భావంతో దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని, యువత విద్యార్థులు వందేమాతరం స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ప్రముఖులు,వ్యాపారస్తులు,హైందవ సోదరులు,వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థిని,విద్యార్థులు, పాల్గొన్నారు

## బ్రాహ్మణ వనభోజన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

– శంకర్ శర్మ



**తెలంగాణసేన :** కార్తీక మాస బ్రాహ్మణ వనభోజన ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు శంకర్ శర్మ అన్నారు శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు శంకర్ శర్మ మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని ఈనెల 9 11 2025 అనగా ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు మర్కుక్ మండలం గణేష్ పల్లి వద్ద గంగు దివాకర్ రావు సంధ్య దంపతుల వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించే కార్తీక వనభోజనాలు, బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేయాలని, దాత్రి నారాయణ కళ్యాణం గాయత్రి మహిళా సంఘం గజ్వేల్ వారిచే నిర్వహించే లలిత సహస్ర పారాయణం సాంస్కృతి కార్యక్రమాలు అనంతరం, కార్తీక వనభోజనాలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సమాజం కుటుంబ సమేతంగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## బాలానగర్ పోలీస్ స్టేషన్ లో 'వందే మాతరం' 150 ఏళ్ల సంస్మరణోత్సవం..!




**(తెలంగాణ సేన న్యూస్) అక్టోబర్ 7) :** జాతీయ గేయం 'వందేమాతరం' 150వ సంస్మరణ కార్యక్రమాన్ని బాలానగర్ పోలీస్ స్టేషన్ లో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి సీఐ 'వందే మాతరం' పూర్తి గేయాన్ని సామూహికంగా ఆలపించారు. అనంతరం బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ 2025తో వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయని, స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తినిచ్చి.. నేటికీ దేశ కీర్తిని, ఐక్యతను పెంపొందిస్తున్న చిరతరమైన ఈ గేయానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్మరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన జాతీయ గేయం 'వందే మాతరా'న్ని 1875 నవంబరు 7న అక్షయ నవమి శుభ వేళ బంకించంద్ర ఛటర్జీ రచించారని.. బలానికి, శ్రేయస్సుకు, దైవత్వానికి స్వరూపంగా మాతృభూమిని కీర్తించే ఈ గేయం.. దేశ ఐక్యత, ఆత్మగౌరవ స్ఫూర్తికి కవితాత్మక వ్యక్తీకరణ అనతికాలంలోనే ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా నిలిచిందన్నారు.

# అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి..!

### చిన్నారులను అంగన్‌వాడి కేంద్రంలో చేర్పించాలి..

### అంగన్వాడి టీచర్ ముదిరెడ్డి శ్రీలత.



**డోర్నకల్,తెలంగాణ సేన ప్రతినిధి :–** అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్ ముదిరెడ్డి శ్రీలత అన్నారు.మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓసి అంగన్వాడి సెంటర్ మరిపెడలో షేక్ ఆషిక్, అస్మ దంపతుల కుమార్తె అనయ అన్న ప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ముఖ్యమని, పౌష్టికాహారం తీసుకోవడంతో గర్భిణులు, పుట్టబోయే బిడ్డ, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పోషకాహారం లోపిస్తే పలు రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో మానసి ఎదుగుదల బాగుండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పోషక విలువలు కలిగిన పాలు, గుడ్లు, తాజా ఆకుకూరలు, పప్పు దినుసులు, చిరుధాన్యాలు తదితర ఆహార పదార్థాలను ప్రతి రోజు తప్పక తీసుకోవాలని సూచించారు.చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పిం చాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు,బద ాలింతలు,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ,దేశభక్తి, విధేయత స్కాట్స్ అండ్ గైడ్స్ తోనే సాధ్యం

### కేంద్రీయ విద్యాలయ ఇంచార్జీ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్

### స్కాట్స్ అండ్ గైడ్స్ నిర్మాత బాడెన్ పావల్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్

### వందేమాతర గీతం 150 ఏళ్ల వేడుక ఆలపించిన వందేమాతర గీతం

**మహుబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన నవంబర్ 7:** జన్ జాతీయ గౌరవ్ పక్వాడ లో భాగంగా గిరిజన సంప్రదాయలపై వ్యాసరచన పోటీల,నిర్వహణ,మహబూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో శుక్రవారం వివిధ




కార్యక్రమాలు చేపట్టారు. స్కాట్స్ అండ్ గైడ్స్ డే ఫౌండేషన్ సందర్భంగా స్కాట్స్ అండ్ గైడ్ నిర్మాత అయిన బాడెన్ పావెల్ చిత్ర పటానికి కేంద్రీయ విద్యాలయ ఇంచార్జీ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, దేశభక్తి, విధేయత తదితర అంశాలలో నిష్ణాతులతో కూడిన అంశాలను పాటించేందుకు స్కాట్ అండ్ గైడ్స్ ఎంతగానో విద్యార్థులకు తోడ్పాటు నిస్తుందని అన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత, గౌరవ, మర్యాదలు పెంపొందుతాయని అన్నారు.అదే




విధంగా వందేమాతరం గీతం నూటయాభై ఏళ్ల వేడుక సందర్భంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.దేశ స్వాతంత్ర్య సమరంలో ఉత్తేజపరిచిన గీతం వందేమాతరం అని పేర్కొన్నారు.జన్ జాతీయ గౌరవ్ పక్వాడ లో భాగంగా గిరిజన సంప్రదాయలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు? : క్రికెటర్లపై సీపీ సజ్జనార్ ఫైర్

### బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన సెలబ్రిటీలు బాధ్యులు కారా అని ప్రశ్నించిన హైదరాబాద్ సీపీ సజ్జనార్

### – అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారని విమర్శ




**తెలంగాణసేన :** క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్‌ధావన్‌పై హైదరాబాద్? సీపీ వీసీ సజ్జనార్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఘాటు వ్యాఖ్యలతో విమర్శించారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్?లో తాజాగా ఒక పోస్ట్ చేశారు. అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శ ఆటగాళ్లు ఎలా అవుతారు అని సజ్జనార్ ప్రశ్నించారు. వేల మంది ఆత్మహత్యలు : బెట్టింగ్ మహమ్మారికి ఎందరో యువకులు బలవుతున్నారని, తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సజ్జనార్ ఆవేదన వ్యక్తం చేశారు. బెట్టింగ్?ల వల్ల వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన సెలబ్రిటీలు బాధ్యులు కారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లైతే సమాజం మేలు కోసం అభిమానులకు నాలుగు మంచి మాటలు చెప్పండి కానీ, తప్పుదోవ పట్టించి వారి ప్రాణాలను తీయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. "వీళ్లేం సెలబ్రిటీలు అభిమానాన్ని కూడా సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శనీయమైన ఆటగాళ్లు ఎలా అవుతారు? బెట్టింగ్ మహమ్మారికి వ్యసనపరులై ఎంతో మంది యువకులు తమ జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. వేలాది మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రచారం చేసిన వీరు, వీటన్నింటికీ బాధ్యులు కారా? సమాజ మేలు కోసం, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి నాలుగు మంచి మాటలు చెప్పండి. అంతేకానీ మిమ్మల్ని అభిమానించే వాళ్లను తప్పుదోవ పట్టించి వారి ప్రాణాలను తీయకండి"– సజ్జనార్, హైదరాబాద్ సీపీ ఆస్తులను జప్తు చేసిన ఈడీ : మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాకు సంబంధించిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) గురువారం జప్తు చేసింది. ఓ అక్రమ బెట్టింగ్ సైట్‌తో ముడిపడి ఉన్న మనీ లాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ ఈ చర్యకు దిగింది. ఈ మేరకు మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద దిల్లీలో రూ.4.5 కోట్లు విలువ చేసే శిఖర్ ధావన్ స్థలాన్ని, రూ.6.64 కోట్ల విలువైన రైనా మ్యూచ్‌వల్ ఫండ్‌ను జప్తు చేసినట్లు ఈడీ వెల్లడించింది. శిఖర్ ధావన్, సురేష్ రైనాతో ఇతర క్రికెటర్లు, నటుల ఆస్తుల జప్తు చర్యలు కొనసాగుతున్న సమయంలో ఈ కేసులో ఇప్పటివరకు రూ.1,000 కోట్లకు పైగా అక్రమ బెట్టింగ్ సంబంధిత లావాదేవీలను ఈడీ బయటపెట్టింది. ఈ కేసులో సురేష్ రైనాకు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, శిఖర్ ధావన్?కు చెందిన రూ.4.5 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. మరికొందరి ఆస్తులు త్వరలోనే : భారతదేశంలో ఆన్‌లైన్ బెట్టింగ్ చట్టవిరుద్ధం, ఆన్?లైన్ బెట్టింగ్ ప్లాట్ ఫాం ద్వారా ప్రకటనలు ఇచ్చిన ప్రముఖులందరికీ ఈడీ గత కొన్ని నెలలుగా సమన్లు ??జారీ చేసింది. ఇద్దరు క్రికెటర్లు ఆన్?లైన్? బెట్టింగ్? సంస్థ నుంచి చెల్లింపులను స్వీకరించడం నేర ప్రక్రియగా పేర్కొన్నారు. ఆన్?లైన్? బెట్టింగ్ సంస్థ నుంచి డబ్బులు పొందిన ఇతర ప్రముఖుల ఆస్తులను ఈడీ త్వరలోనే అటాచ్ చేసే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. ఈ కేసులో ఇప్పటికే క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పా, నటులు సోనుసూద్, ఊర్వశి రౌతేలా, టీఎంసీ మాజీ ఎంపీ మిమి చక్రబర్తి ఉన్నారు.

## చిట్యాల సమీపంలో డివైడర్‌ను ఢీకొట్టి కారు బోల్తా.. చెలరేగిన మంటలు




**తెలంగాణసేన , నల్లగొండ:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి వద్ద జాతీయ రహదారిపై పెను ప్రమాదం (%=శీఖ్రుస ాూషెఱఅసవత్%) తప్పింది. విజయవాడ నుంచి హైదరాబాద్ వస్తున్న ఓ కారు గుండ్రాంపల్లి వద్ద అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. అనంతరం బోల్తాపడింది. దీంతో మంటలు చెలరేగి కారు దగ్ధమయింది. అయితే అందులో ఉన్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్వల్పంగా గాయపడిన వారిని దవాఖానకు తరలించారు. రోడ్డు ప్రమాదంతో చిట్యాల వరకు వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రమాదానికి గురైన కారును పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తున్నారు.

# ఊరంతా పీతల వేటపైనే జీవనం

**అక్కడి నుంచే 3 జిల్లాలకు ఎగుమతి**

**తాళ్లరేవు మండలం పెదవలసలో పీతల వేట**

**4 గంటలకే పడవపై కోరింగ అభయారణ్యంలోని మడ అడవుల్లో మత్స్యకారులు**



మాంసాహార ప్రియులు పీతల కూరంటే చెవి కోసుకుంటారు. సముద్రాలు, నదీ తీర ప్రాంతాల్లో లభించే పీతల రుచికి దాసోహం అనాల్సిందే. అలాంటి ఈ పీతలకు పెట్టింది పేరు గోదావరి జిల్లాలు. అందులోని తూర్పు గోదావరి జిల్లాలోని తాళ్లరేవు మండలం పెదవలసలో ఇవి ప్రత్యేకం. అక్కడ ఊరంతా వీటి వేటపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. తెల్లవారుజాము 4 గంటలకే పడవపై కోరింగ అభయారణ్యంలోని మడ అడవుల్లో వీటి వేటకు బయలు దేరతారు. వారి పూర్వీకుల నుంచి ఇదే వృత్తిని కొనసాగిస్తున్నారు. మడ చెట్లు, పాయల చెంతన ఉండే పీతలను ఇట్టే గుర్తిస్తారు. ఏ బొరియలో ఎంత సైజు పీత ఉంటుందో చెప్పేస్తారు.

**ఇక్కడి నుంచే 3 జిల్లాలకు:**

పీతల అమ్మకానికి పెదవలసలలో ప్రత్యేక మార్కెట్ ఉంది. ఇక్కడి నుంచే ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నలు మూలల చేపల మార్కెట్లలో విక్రయించేందుకు మహిళలు తీసుకెళ్తారు. భారీ మొత్తంలో కాకినాడ పోర్టుకు తరలించి అక్కడి నుంచి కోల్‌కతా మీదుగా చైనా తరలిస్తారు. వీటిపై ఒక్కో మత్స్యకారుడు రోజుకు రూ.500- 900 వరకు సంపాదిస్తారు. వీటి వేట కోసం ఒక పడవపై 10 మంది వరకు మత్స్యకారులు వెళ్తారు. పెదవలసల గ్రామంలో 400 మంది మత్స్యకారుల వరకు ఉన్నారు. అందులో 90 శాతం మంది ఈ పీతలను వేటాడుతుంటారు. అక్కడ దొరికే పీతల బరువు సుమారు 100 నుంచి 190 గ్రాముల వరకు ఉంటుంది. వాటి ధర కేజీ రూ.250 ఉంటుంది. అదే 200 గ్రాముల సైజు ధర కేజీ రూ.350 వరకు ఉంటుంది. ఈ పీతలలో గుడ్డు, మగ, ఆడ, కన్నె రకాలు ఉంటాయి.

**పెదవలసల మార్కెట్‌లో పీతల విక్రయం**

చేపలు, రొయ్యల మాదిరిగానే పీతల పెంపకం: చేపలు, రొయ్యల మాదిరిగానే పీతల పెంపకమూ కొన్నాళ్లుగా నడుస్తోంది. వీటి పెంపకానికి కోనసీమ జిల్లాలోని తాళ్లరేవు, ఐ.పోలవరం, కాట్రేనికోన, ఉప్పలగుప్తం మండలాల పరిధిలోని సముద్రతీరం, మడ అడవులు పీతల సాగుకు అనుకూలం. గతంలో పల్లం, భైరవపాలెం, చిర్రయానాం, గచ్చికాయలపొర, చినబొడ్డు వెంకటాయపాలెం, పెదబొడ్డు వెంకటాయపాలెం, గాడిమొగ ప్రాంతాల్లోని 3 వేల ఎకరాల్లో సాగు ఉండేది.ప్రస్తుతం ఉప్పలగుప్తం, కాట్రేనికోన మండలాల పరిధిలో 100 ఎకరాల్లో 273 మంది సాగు చేస్తున్నారు. సీడ్ కావాలంటే రైతులంతా 1300 కిలోమీటర్ల దూరంలో ఉన్న చెన్నై వెళ్లి ఒక్కో పీత పిల్లకు రూ.12, రవాణాకు రూ.3 వెచ్చించి తెచ్చుకుంటున్నారు. వాహన అద్దెకు సుమారు రూ.60 వేల వ్యయమవుతుండడం, రవాణాలో దాదాపు 50 శాతం చనిపోతుండటంతో క్రమేపీ సాగుకు చాలా మంది దూరమయ్యారు. పీతల హేచరీ వస్తే గరిష్ఠంగా 5 కిలోమీటర్ల దూరంలోనే వీరికి సీడ్ లభిస్తుంది.

**విదేశాల్లో ఎంతో గిరాకీ :**

ఔషధ గుణాలున్న ఈ పీతలకు జపాన్, సింగపూర్, చైనా, ఇండోనేషియా, వియత్నాం, మలేసియా తదితర దేశాల్లో మంచి గిరాకీ ఉంది. సాగు పూర్తయిన తరువాత పీతలను సాయంత్రం 6 గంటలకు రాజమహేంద్రవరం నుంచి రైలులో చెన్నై తీసుకెళ్తారు. మర్నాడు సాయంత్రం ఎయిర్‌కార్గోలో విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు.

# రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో వీధికుక్కలు ఉండకూడదు

**పెరుగుతున్న కుక్కకాటు ఘటనలపై సుప్రీంకోర్టు ఆందోళన**

**వీధికుక్కలను పట్టుకునేందుకు జాయింట్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశం**

**జాతీయ, రాష్ట్ర రహదారుల నుంచి పశువులను తొలగించాలన్న సుప్రీం**

**పట్టుకున్న పశువులను షెల్టర్ హోమ్‌లకు తరలించాలని సూచన**



దేశవ్యాప్తంగా వీధికుక్కలు, రహదారులపై తిరిగే పశువుల నియంత్రణపై సుప్రీంకోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఆసుపత్రులు వంటి ప్రజా ప్రాంగణాల్లో కుక్కకాటు ఘటనలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని పేర్కొంటూ, ఆయా ప్రాంతాలను వీధికుక్కల రహితంగా మార్చాలని అధికారులను ఆదేశించింది.జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపట్టింది. సంస్థాగత ప్రాంతాల్లో కుక్కకాటు కేసులు పెరిగిపోతుండటాన్ని తీవ్రంగా పరిగణించింది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు సమన్వయంతో ఒక జాయింట్ డ్రైవ్ నిర్వహించి, ఈ ప్రాంతాల్లోని వీధికుక్కలను పట్టుకోవాలని స్పష్టం చేసింది.అదేవిధంగా, జాతీయ, రాష్ట్ర రహదారులతో పాటు ఇతర రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న పశువుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. తక్షణమే చర్యలు చేపట్టి, రోడ్లపై ఉన్న పశువులను పట్టుకుని, వాటిని షెల్టర్ హోమ్‌లకు తరలించాలని ఆదేశించింది. వాటికి అవసరమైన సంరక్షణ, వసతులు కల్పించాలని సూచించింది. ఈ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) కచ్చితంగా అమలు చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# హైవేలపై క్యూ ఆర్ కోడ్ బోర్డులు

**స్కాన్ చేస్తే చాలు మీకు కావాల్సిన సమాచారం మీ చేతిలో**

**రహదారులపై ప్రయాణం సాఫీగా సాగించేందుకు ప్రాధాన్యం ఇస్తున్న జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ**

**త్వరలో అందుబాటులోకి రానున్న క్విక్ రియాక్షన్ కోడ్**




రాష్ట్రంలో జాతీయ రహదారి మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి. అటువంటి పరిస్థితుల్లో అర్ధరాత్రి వేళ ఎవరికి సమాచారం అందించాలో కూడా తెలియని పరిస్థితి ఉంటుంది. ఆ సమయంలో బాధితులకు సమాచారం తెలియక, సకాలంలో సేవలు అందకపోవడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతుంటారు.ఈ నేపథ్యంలో రహదారులపై అత్యవసర సేవల సమాచారం తెలిపేందుకు ప్రభుత్వం క్యూఆర్ కోడ్‌లు ఏర్పాటు చేస్తోంది. వీటిని ప్రతి 10 కిలో మీటర్లకు ఒక చోట అమరుస్తున్నారు. దీంతో రాకపోకల సమయంలో ప్రయాణికులకు ఎంతో ఉపయుక్తంగా ఉండనున్నాయి.ఈ రహదారులపై ప్రయాణం సాఫీగా సాగేందుకు, ప్రయాణికులకు అవసరమైన సేవలు అందించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. దీనిలో భాగంగా క్యూఆర్ (క్విక్ రియాక్షన్) కోడ్‌లను త్వరలో అందుబాటులోకి తీసుకురానుంది. ఆ కోడ్‌లతో కూడిన బోర్డులు ఈ నెలలోపు ఏర్పాటు చేయనున్నారు.

**ఎందుకంటే :** మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్ జిల్లాల మీదుగా 6 జాతీయ రహదారులు వెళుతున్నాయి. ఈ జాతీయ రహదారిపై వెళ్లే సమయంలో అత్యవసరమైన సమస్య వస్తే ఎవరిని సంప్రదించాలో తెలియక తికమకపడుతుంటారు. కొన్నిసార్లు పెట్రోల్ అయిపోయినా ఇబ్బంది పడాల్సిందే. ఇలా ప్రయాణంలో మనకు కావాల్సిన సమాచారం తెలుసుకోలేక అవస్థలు పడుతుంటారు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రహదారులపై క్యూఆర్ కోడ్ బోర్డులు ఏర్పాటు చేయనున్నారు.

**ఎక్కడెక్కడ ఉంటాయంటే :** ఈ క్యూఆర్ కోడ్ బోర్డులు టోల్ ప్లాజాలు, ట్రక్ లే బై ప్రాంతాలు, నగరాల ఎంట్రీ రోడ్లు, ప్రధాన పట్టణాలు, హైవే ప్రారంభం, స్లిప్ రోడ్లు, ప్రధాన కూడళ్లు, ముగింపు ప్రాంతాలు, పెట్రోల్ బంక్‌లు, సర్వీస్ కేంద్రాల వంటి ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారు.

**ఏం చేయాలంటే :** ఎంపిక చేసిన ప్రదేశాల్లో వాహన చోదకులకు సులువుగా అర్థమయ్యేలా మూడు భాషల్లో ఉంటాయి. ఇలా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే పూర్తి సమాచారం ఫోన్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. మనకు అవసరమైన అంశంపై క్లిక్ చేస్తే సదరు సమాచారం తెలిసిపోతుంది.

**ఏమేం తెలుసుకోవచ్చంటే :**

ఎన్‌హెచ్ నిర్మాణం, నిర్వహణ కాలం, అత్యవసర హెల్ప్‌లైన్ నంబరు 1033

రహదారి సంఖ్యతో పాటు ప్రాజెక్టు వైశాల్యం, పొడువు తెలుసుకోవచ్చు.

రహదారిపై పెట్రోలింగ్, టోల్, ప్రాజెక్ట్ మేనేజర్, ఇతర అధికారుల నంబర్లు.

అలాగే సమీపంలోని ఉన్న ఆసుపత్రులు, పెట్రోల్ బంకులు, వాష్‌రూమ్స్, రెస్టారెంట్లు, పోలీస్‌స్టేషన్లు.

వాహన సర్వీస్ స్టేషన్లు, ఈ-ఛార్జింగ్ స్టేషన్ల వివరాలు, పంక్చర్ షాపులు.

ఇంకా రహదారి పక్కన ఉండే రెస్ట్ ఏరియాలు కూడా తెలుసుకోవచ్చు.

**ప్రయాణికులకు అవగాహన :** ఇలాంటి సౌకర్యాలతో రహదారి భద్రతను మెరుగుపరచడమే కాకుండా ప్రయాణికులకు ఆయా జాతీయ రహదారుల సమాచారాన్ని, అత్యవసర నంబర్లను అందుబాటులో ఉంచుతాయని, వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచి జాతీయ రహదారులపై అవగాహన కల్పిస్తామని ఎన్‌హెచ్ఏఐ తెలిపింది.

# నేను చెప్పిందే జరగబోతోంది...

**బీహార్‌లో మా పార్టీ చరిత్ర సృష్టించబోతోంది: ప్రశాంత్ కిశోర్**

**బీహార్ తొలి విడత ఎన్నికల్లో రికార్డు స్థాయిలో పోలింగ్**

**74 ఏళ్ల తర్వాత అత్యధికంగా 64.66 శాతం ఓటింగ్ నమోదు**

**ప్రజలు మార్పు కోరుకుంటున్నారనడానికి ఇదే నిదర్శనం అన్న పీకే**

**రాష్ట్రంలో జన్ సురాజ్ పార్టీ ఒక ప్రత్యామ్నాయంగా నిలిచిందని వ్యాఖ్య**

**పెరిగిన పోలింగ్ శాతంతో ప్రధాన పార్టీల్లో పెరిగిన టెన్షన్**



బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ముగిసింది. ఓటర్లు ఊహించని రీతిలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి, రాష్ట్ర ఎన్నికల చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించారు. నిన్న జరిగిన తొలి దశ పోలింగ్‌లో ఏకంగా 64.66 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించింది. దాదాపు 74 ఏళ్ల తర్వాత బీహార్‌లో నమోదైన అత్యధిక పోలింగ్ శాతం ఇదే కావడం గమనార్హం. 1951లో జరిగిన ఎన్నికల తర్వాత ఇంతటి భారీస్థాయిలో ఓటింగ్ జరగడం ఇదే ప్రథమం.ఈ రికార్డు స్థాయి పోలింగ్‌పై జన్ సురాజ్ పార్టీ అధినేత, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ స్పందించారు. బీహార్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తాను కొన్ని నెలలుగా చెబుతున్న మాటే నిజమైందని అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో 60 శాతానికి పైగా ప్రజలు మార్పును ఆశిస్తున్నారని, వారికి జన్ సురాజ్ పార్టీ ఒక బలమైన ప్రత్యామ్నాయంగా నిలిచిందని పేర్కొన్నారు. ఛత్ పండుగ కూడా పోలింగ్ పెరగడానికి ఒక కారణమని, నవంబర్ 14న ఫలితాల రోజున తమ పార్టీ చరిత్ర సృష్టించబోతోందని ధీమా వ్యక్తం చేశారు.బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉండగా, రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. తొలి విడతలో భాగంగా గురువారం 121 స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మిగిలిన 122 స్థానాలకు రెండో విడత పోలింగ్ మంగళవారం జరగనుంది. ఈ ఎన్నికల్లో ప్రధానంగా ఎన్డీఏ, ఇండియా కూటముల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది.ఈసారి ఓటర్లు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారని ఎన్నికల అధికారులు తెలిపారు. 2020 ఎన్నికల్లో 57.29 శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి తొలి విడతలోనే ఆ రికార్డు బద్దలైంది. ఊహించని రీతిలో పెరిగిన ఈ ఓటింగ్ శాతం ఇప్పుడు అన్ని పార్టీల్లోనూ ఉత్కంఠ రేపుతోంది. ఇది ఎవరికి అనుకూలిస్తుందనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

# అంతరిక్షంలోకి తెలుగు అమ్మాయి..

**వ్యోమగామి శిక్షణకు ఎంపికైన నిడదవోలు యువతి**

**అమెరికా వ్యోమగామి శిక్షణకు ఎంపికైన ఏపీ అమ్మాయి**

**తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన కైవల్య రెడ్డి**


**ఫ్లోరిడాలో నాలుగేళ్ల పాటు కొనసాగనున్న శిక్షణ**

**ప్రపంచవ్యాప్తంగా వేల మంది నుంచి 150 మంది ఎంపిక**

**నాసా మాజీ వ్యోమగాముల ఆధ్వర్యంలో ట్రైనింగ్**

**2029లో అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతున్న కైవల్య**



ఏపీకి చెందిన ఓ యువతి అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. అంతరిక్షంలోకి అడుగుపెట్టే తన కలను సాకారం చేసుకునే దిశగా కీలక మైలురాయిని దాటింది. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన కుంచల కైవల్య రెడ్డి, అమెరికాలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక వ్యోమగామి శిక్షణకు ఎంపికైంది. ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా, కేవలం 150 మంది మాత్రమే అర్హత సాధించారు. వారిలో కైవల్య రెడ్డి ఒకరిగా నిలవడం విశేషం.ఈ శిక్షణ నాలుగేళ్ల పాటు కొనసాగనుంది. దీనిని విజయవంతంగా పూర్తి చేసిన వారు 2029లో అంతరిక్ష యాత్రకు వెళ్లనున్నారు. ఈ యాత్రలో భాగంగా వ్యోమగాములు భూమి నుంచి 300 కిలోమీటర్ల ఎత్తులో కక్ష్యలో పరిభ్రమించనున్నారు. మొత్తం 5 గంటల పాటు సాగే ఈ మిషన్‌లో సుమారు 3 గంటల పాటు జీరో గ్రావిటీలో గడుపుతారు. కైవల్యకు నాసా మాజీ వ్యోమగామి, 224 రోజులు అంతరిక్షంలో గడిపిన విలియం మెక్‌ఆర్థర్, బ్రెజిల్ తొలి వ్యోమగామి మార్కోస్ పోంటెస్ వంటి ప్రముఖ నిపుణులు శిక్షణ ఇవ్వనున్నారు.కైవల్య రెడ్డి తండ్రి కుంచాల శ్రీనివాసరెడ్డి, నిడదవోలు మండలం సమిశ్రగూడెంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆమె తల్లి విజయలక్ష్మి గృహిణి. తనకు చిన్నప్పటి నుంచే అంతరిక్షం, ఖగోళ శాస్త్రంపై ఆసక్తి ఉండేదని కైవల్య తెలిపింది. భవిష్యత్తులో జర్మనీలో ఆస్ట్రోఫిజిక్స్ చదివి ఖగోళ శాస్త్రవేత్త కావాలన్నదే తన లక్ష్యమని పేర్కొంది.17 ఏళ్లకే ఈ ఘనత సాధించిన కైవల్య, గతంలోనూ తన ప్రతిభను చాటుకుంది. 2023లో నాసా ఆధ్వర్యంలో జరిగిన 'అంతర్జాతీయ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం'కు కూడా ఎంపికైంది. ఆ కార్యక్రమంలో భాగంగా ఆమె అమెరికాలోని అలబామాలో 15 రోజుల పాటు శిక్షణ పొందింది. సైన్స్ పట్ల ఆమెకున్న ఆసక్తి, పట్టుదలే ఈ అరుదైన అవకాశాలను అందిస్తున్నాయని పలువురు అభినందిస్తున్నారు.

# సూరత్‌లో అమానుషం

**యువకుడిని కొట్టి, కత్తితో బెదిరించి కాళ్లు నాకించాడు!**

**యువకుడిని చితకబాది కత్తితో బెదిరించిన దుండగుడు**

**నిందితుడే స్వయంగా వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్**

**భయంతో నగరం విడిచి పారిపోయిన మధ్యప్రదేశ్‌కు చెందిన బాధితుడు**

**వీడియోల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**



గుజరాత్‌లోని సూరత్ నగరంలో మానవత్వం సిగ్గుపడే ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ యువకుడిని దారుణంగా కొట్టి, కత్తితో బెదిరించి, బలవంతంగా కాళ్లు నాకించారు. ఈ పైశాచిక చర్యను నిందితుడే స్వయంగా తన ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం గమనార్హం. ప్రస్తుతం ఈ వీడియోలు వైరల్ కావడంతో ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మధ్యప్రదేశ్‌కు చెందిన సుధీర్ పాండే అనే యువకుడు ఉపాధి కోసం సూరత్‌కు వచ్చి అమ్రోలి ప్రాంతంలోని ఓ హోటల్‌లో పనిచేస్తున్నాడు. అక్కడే ఈ దాడి జరిగింది. దాడికి పాల్పడిన వ్యక్తిని బాధితుడు "భోలా భాయ్" అని పిలుస్తున్నట్లు వీడియోలో వినిపిస్తోంది. నిందితుడు కత్తి చూపించి సుధీర్‌ను బెదిరిస్తూ తీవ్రంగా కొట్టాడు. "భోలా భాయ్, నన్ను క్షమించు. నేను ఇకపై ఎప్పుడూ సూరత్‌కు తిరిగి రాను" అని బాధితుడు వేడుకుంటున్న దృశ్యాలు వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయినా కనికరించని నిందితుడు సుధీర్ జుట్టు పట్టుకుని లాగుతూ, క్షమాపణ చెప్పాలని ఒత్తిడి చేశాడు. అంతటితో ఆగకుండా, అవమానపరిచే రీతిలో తన కాళ్లను నాకమని బలవంతం చేశాడు. ఈ ఘటనకు సంబంధించిన రెండు వేర్వేరు వీడియోలను నిందితుడే చిత్రీకరించి, సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నాడు. ఒక వీడియోలో నిందితుడు ఎర్ర టీ-షర్ట్‌లో కనిపించాడు.ఈ దాడితో తీవ్ర భయాందోళనకు గురైన సుధీర్ పాండే, నగరాన్ని విడిచి పారిపోయినట్లు సమాచారం. ఈ వీడియోలు పోలీసుల దృష్టికి వెళ్లడంతో వారు విచారణ ప్రారంభించారు. వైరల్ అవుతున్న వీడియోల ఆధారంగా సాక్ష్యాలు సేకరించి, దర్యాప్తు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. అయితే, ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

**ఓవర్‌డోస్‌తో యువకుడి మృతి**

హైదరాబాద్‌లో డ్రగ్స్ మరోసారి కలకలం రేపాయి. మాదకద్రవ్యాలు మోతాదుకు మించి తీసుకోవడంతో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. మృతుడితో పాటు నివసిస్తున్న మరో ఇద్దరు స్నేహితులు కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు నిర్వహించిన పరీక్షల్లో నిర్ధారణ అయింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జహనూమకు చెందిన సెల్‌ఫోన్ మెకానిక్ మహ్మద్ అహ్మద్ (26), రాజేంద్రనగర్ సర్కిల్‌లోని కెన్వర్త్ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నంబర్-805లో నివాసం ఉంటున్నాడు. అతడితో పాటు అత్తాపూర్‌కు చెందిన సయ్యద్ బిన్ సలామ్ (23) నగరానికి చెందిన షేక్ జారా, కోల్‌కతాకు చెందిన మొమతా బిస్వాస్ కలిసి కో లివింగ్‌లో ఉంటున్నారు.బుధవారం ఉదయం అహ్మద్ లక్డీకాపూల్ వెళ్లి ఓ చిన్న ప్యాకెట్‌లో డ్రగ్స్ కొనుగోలు చేసి తెచ్చాడు. అదే రోజు రాత్రి డ్రగ్స్ తీసుకుని నిద్రపోయాడు. అయితే, అర్ధరాత్రి సుమారు 1:30 గంటల సమయంలో అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో స్నేహితులు గమనించారు. అప్పటికే అతడు మృతి చెందాడు. డ్రగ్స్ ఓవర్‌డోస్ వల్లే అహ్మద్ మరణించి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. అహ్మద్ స్నేహితులైన సయ్యద్ బిన్ సలామ్, ఓ యువతికి వైద్య పరీక్షలు నిర్వహించగా, వారు కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు పాజిటివ్‌గా తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన రాజేంద్రనగర్ పోలీసులు.. ఒకే ఇంట్లో ఇద్దరు యువకులు, ఇద్దరు యువతులు ఎందుకు కలిసి ఉంటున్నారు? అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 08 - 11 - 2025

# ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా బరువు తగ్గడంలేదా.. తేనెను ఇలా వాడితే.. ఈజీగా తగ్గిపోతారు..!







మారిన ఆహారపు అలవాట్లు, అస్తవ్యస్థమైన జీవనశైలి కారణంగా ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక బరువు, ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారు. ముఖ్యంగా ఆహారపు అలవాట్ల కారణంగానే ఎక్కువ మంది అధిక బరువు, బెల్లీ ఫ్యాట్ సమస్యలను ఎదుర్కొవాల్సి వస్తుంది. అయితే, బరువు తగ్గడానికి చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు ఆహారంలో మార్పులు చేసుకుంటే.. మరికొందరు ఎక్సర్ సైజులు, జిమ్‌ల చుట్టూ తిరుగుతున్నారు. అయితే, చాలా మందిలో ఎక్కువ మార్పు కనిపించడం లేదు. ఎన్ని ప్రయత్నాలు చేసినా బరువు తగ్గలేకపోతున్నారు. అలాంటి వారికి కొన్ని ఇంటి చిట్కాలు అద్భుత మేలు చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనే ప్రయత్నంలో ఉన్నవారు తేనె తీసుకోవడం వల్ల బరువు ఈజీగా తగ్గుతారని అంటున్నారు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం...

తేనెలో విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. బరువుని కంట్రోల్ చేసుకోవాలనుకునే వారికి ప్రాసెస్డ్ షుగర్ కంటే తేనె బెస్ట్ ఆప్షన్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తేనెలోని గుణాలు శరీరానికి చాలా మంచివి. నీరసంగా ఉన్నప్పుడు ఒక టీ స్పూన్ తేనె తింటే చాలు సమస్య ఇట్టే తగ్గిపోతుందని నిపుణులు చెబుతున్నారను. అందుకకు దీనిని నేచురల్ ఎనర్జీ బూస్టర్ అంటారు.

తేనెని తీసుకుంటే మెటబాలిజం పెరుగుతుంది. దీని వల్ల జీర్ణశక్తి సరిగ్గా పెరిగి మనం తీసుకున్న ఆహారాన్ని బాడీ సరిగ్గా అబ్జార్బ్ చేసుకుంటుంది. దీంతో పోషకాలు అందుతాయి. బరువు కూడా తగ్గుతారు. తేనె తీసుకోవడం వల్ల అధిక క్యాలరీలు కలిగిన స్వీట్లపై కోరికలు తగ్గుతాయి. తేనెలో ఉండే కార్బోహైడ్రేట్లు త్వరిత శక్తిని అందజేస్తాయి.

ప్రతిరోజూ గోరు వెచ్చని నీటిలో తేనె వేసుకోవాలి. జీవక్రియను మెరుగ్గా చేసేందుకు తేనెని ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో కలిపి తీసుకోవచ్చు. దీనిని తీసుకోవడం వల్ల ఆకలి, ఎక్కువగా తినాలన్న కోరికలను తగ్గిస్తుంది. ఇది కేలరీలు తీసుకోకుండా చూస్తుంది.

తేనె తీసుకుంటే జీర్ణ వ్యవస్థ క్లీన్ అవుతుంది. ఇది నేచురల్ ప్రోబయోటిక్‌గా పనిచేస్తుంది. దీంతో బాడీ నుండి టాక్సిన్స్ బయటికెళ్ళిపోతాయి. దీంతో బరువు తగ్గడమే కాదు.. మన బాడీలో వ్యాధికారకాలన్నీ బయటికి వెళ్తాయి. ప్రతిరోజూ గోరు వెచ్చని నీటిలో తేనె వేసుకుని తీసుకోవటం వల్ల బరువు తగ్గుతారు.

తేనె తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యానికి కూడా మంచిది. తిన్న తర్వాత గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె వేసుకుని తీసుకోవటం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, ఒక గ్లాసు గోరు వెచ్చని పాలలో తేనెను కలిపి తీసుకోవటం వల్ల వేగంగా బరువు తగ్గడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# తెలుగింటి వంటకాలతో 35 KGల బరువు తగ్గిన కుర్రోడు.. వీడియో చూశారా?



నేడు జీవితం ఒక దిశలో కదులుతుంటే, శరీరం మరో దిశలో కదులుతోంది. ఈ ఒత్తిడితో కూడిన జీవితంలో శరీర ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను జాగ్రత్తగా చూసుకోవడం అంత సులువుకాదు. ఈ రెండింటినీ సమతుల్యంగా ఉంచడం కష్టమని అనుకునేవారు లేకపోలేదు. కొంత మంది ప్రతిరోజూ గంటల తరబడి కసరత్తులు చేసినా.. నేటి కాలంలో యువత ఎదుర్కొంటున్నఅతి ముఖ్యమైన సమస్యల్లో ఉభకాయం ఒకటి. నేడు జీవితం ఒక దిశలో కదులుతుంటే, శరీరం మరో దిశలో కదులుతోంది. ఈ ఒత్తిడితో కూడిన జీవితంలో శరీర ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను జాగ్రత్తగా చూసుకోవడం అంత సులువుకాదు. ఈ రెండింటినీ సమతుల్యంగా ఉంచడం కష్టమని అనుకునేవారు లేకపోలేదు. కొంత మంది ప్రతిరోజూ గంటల తరబడి కసరత్తులు చేసినా.. ఎంత మాత్రం ప్రయోజనం ఉండదు. ఇలాంటి వారు తమ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు చేసుకుంటే తేలికగా బరువు తగ్గొచ్చని ఓ యువకుడు చెబుతున్నాడు. సప్లిమెంట్లు, కఠినమైన ఆహార నియమాలు పాటించకుండానే సహజ పద్ధతుల్లో 35 కిలోగ్రాముల బరువు తగ్గి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఫిట్‌నెస్ బ్లాగర్ %ూ%జితిన్ ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేశాడు. తాను ఏ విధంగా బరువు తగ్గాడో ఆ వివరాలు ఇందులో నెటిజన్లతో పంచుకున్నాడు. ముఖ్యంగా ప్రోటీన్ అధికంగా ఉండే దక్షిణాది అల్పాహారాలను తీసుకోవడం ద్వారా బరువు తగ్గడం సాధ్యమైందని జితిన్ వివరించాడు. సాధారణంగా ప్రతిరోజూ చేసే వంటలతో తన బరువు తగ్గే రహస్యాన్ని వెల్లడించాడు. అనవసరమైన పద్ధతులను ఉపయోగించకుండా సహజ ఆహారాలను ఉపయోగించడం ద్వారా అతను బరువు తగ్గాడట. ఈ వీడియో జితిన్ ఏడు శాఖాహార ఆహారాలను ప్రస్తావించాడు. రుచికరమైన, సులభంగా తయారు చేయగల వంట పద్ధతులను కూడా ఇందులో ప్రస్తావించాడు. దీని గురించి ఇక్కడ మరింత చూడండి.

### పనీర్ స్టఫ్డ్ గోధుమ దోస

మీరు ప్రతిరోజూ దోస తినే అలవాటు ఉంటే, బియ్యం పిండి దోసకు బదులుగా గోధుమ దోస తయారు చేసుకోండి. పనీర్ మసాలా, ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కొత్తిమీర వేసి చట్నీ తయారు చేసుకుని, గోధుమ దోసతో దీన్ని తింటే, భలే రుచిగా ఉంటుంది. శరీరానికి కూడా మంచిది. ఇది దాదాపు 18 గ్రాముల ప్రోటీన్, 300 కేలరీలను అందిస్తుంది. బరువు తగ్గేటప్పుడు కండరాలు బాధపడకుండా కూడా ఇది నివారిస్తుంది.

### గుడ్డు మసాలాతో రాగి రోటీ

ఈ వంటకం మాంసాహారులకు మంచిది. ఉల్లిపాయ, టమోటా, గుడ్డు మసాలాతో రెండు ఉడికించిన గుడ్లు వేసి తయారు చేసుకోవాలి. అలాగే రాగి, బజ్రా లేదా జోవర్‌తో తయారు చేసిన రాగి రోటీ కూడా ఆరోగ్యానికి మంచిది. ఇందులో 18 గ్రాముల ప్రోటీన్, 230 కేలరీలు మాత్రమే ఉంటాయి. రాగిలోని అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణ ప్రయోజనాలను పెంచుతుంది.

### శనగ పిండి దోస విత్ పుదీనా చట్నీ

శనగ పిండి (బేసన్) తో తయారుచేసిన క్రిస్పీ దోస రుచికరమైన అల్పాహారం. అల్లం, పచ్చిమిర్చి, కొత్తిమీరను పిండిలో కలిపి తయారు చేసుకోవాలి. పెరుగుతో చేసిన పుదీనా చట్నీ శనగపిండి దోసతో కలిపి తినవచ్చు. ఇందులో 12 గ్రాముల ప్రోటీన్, 240 కేలరీలు ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది.

# అన్ని రోగాలకు ఒక్కటే మందు.. 30 రోజులు తాగి చూడండి.. ఆ తర్వాత




బాడీలో మెటబాలిజం పెరుగుతుంది. దీంతో మలబద్దకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మం సాగే గుణాన్ని ప్రోత్సహిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతోపాటు జుట్టు నల్లగా మారుతుంది. క్రమం తప్పకుండా ఏబీసీ జ్యూస్ తాగుతూ ఉండటం వల్ల యవ్వనంగా కనిపిస్తారు. యాపిల్, బీట్ రూట్, క్యారెట్ కలిపి చేసే దాన్నే ఏబీసీ జ్యూస్ అంటారు. ప్రతిరోజూ ఈ జ్యూస్ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. రోజూ ఏబీసీ జ్యూస్ ను తాగితే రోగ నిరోధక శక్తి స్థాయిలు అమాంతం పెరుగుతాయి. అలాగే శరీరంలో యాంటీ ఆక్సిడెంట్ల నిల్వ పెరుగుతుంది. ఈ మూడింటితో చేసే జ్యూస్ లో యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ-రాడికల్స్‌తో పోరాడి ఆక్సీకరణ ఒత్తిడిని నియంత్రిస్తాయి. ఈ జ్యూస్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణ సంబంధ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఏబీసీ జ్యూస్ తీసుకోవటం వల్ల శరీరంలో తెల్ల రక్త కణాలు ఉత్పత్తి కూడా పెరుగుతుంది. రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది. ఈ జ్యూస్ చర్మానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. చర్మానికి సహజమైన రంగును ఇస్తాయి. చర్మంలో ఉన్న టాక్సిన్స్, మురికిని వదిలేస్తాయి. ఫలితంగా చర్మం కాంతివంతంగా మారుతుంది.


బరువు తగ్గాలనుకునే వారికి ఏబీసీ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. దీనిలోని ఫైబర్ లక్షణాలు రోజంతా మిమ్మల్ని తక్కువ ఆహారం తినేలా చేస్తాయి. ఫలితంగా బరువు నియంత్రణలో ఉంటుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. తీవ్రమైన అలసట, నీరసం ఉన్నవారు ఈ జ్యూస్‌ను తాగితే శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. బాడీలో మెటబాలిజం పెరుగుతుంది. దీంతో మలబద్దకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం, శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఈ జ్యూస్‌లో ఉండే విటమిన్లు, మినరల్స్ చర్మం సాగే గుణాన్ని ప్రోత్సహిస్తాయి. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. దీంతోపాటు జుట్టు నల్లగా మారుతుంది. క్రమం తప్పకుండా ఏబీసీ జ్యూస్ తాగుతూ ఉండటం వల్ల యవ్వనంగా కనిపిస్తారు.

## అలోవీరాతో అద్భుత ప్రయోజనాలు..
# ఈ విషయాలు తప్పక తెలుసుకోండి..



అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవీరాతో మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి అలోవీరాతో అనేక ప్రయోజనాలు ఉంటాయి. చర్మ సమస్యలతో పాటు డయోబెటిస్ రోగులకు అలోవీరా అద్భుతంగా పని చేస్తుంది. జిడ్డు చర్మంతో చాలా మంది ఇబ్బందిపడుతుంటారు. ఇలాంటి వారు కలబంద ఆకుని నీళ్లలో కాసేపు మరిగించి దాన్ని పేస్ట్‌లాగా వాడుకోవచ్చు. ఇలాంటి ఫేస్ మాస్క్‌తో మంచి ఫలితం ఉంటుంది. ముఖంలో ట్యాన్ సమస్యకు కూడా అలోవీరాతో చెక్ పెట్టొచ్చు. అలోవీరా గుజ్జును నిమ్మరసం, పసుపు వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో ట్యాన్ సమస్య తగ్గుతుంది. అలోవీరాను పచ్చిగా లేదా జ్యూస్ గా కూడా తీసుకోవచ్చు. ఫలితంగా చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంటాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అలోవీరా జ్యూస్ ద్వారా విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. మంచి ఆరోగ్య ఫలితాలు అందుతాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి. గుండె సంబధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంతో పాటు రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలోనూ అలోవీరా జ్యూస్ అద్భుత మేలు చేస్తుంది. అలోవీరా ఆంత్రాక్వినోన్స్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇవి మలబద్ధకానికి ప్రకృతి ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలోవెరా గుజ్జునూ.. కొబ్బరి నూనెతో కలిపి తలకు పట్టిస్తే మంచి మేలు చేస్తుంది. దీంతో జుట్టు రిపేర్ అవుతుంది. చుండ్రు వదిలిపోతుంది. తలలోని మృత కణాలు తొలగిపోతాయి. మీ జుట్టు మెరుస్తూ, స్మూత్‌గా మారిపోతుంది. జుట్టు రాలిపోయేవారు ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలుంటాయి. కడుపులోని కొవ్వు, చెడు పదార్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ మొత్తం క్లీన్ అయిపోతాయి. ఉత్తి జ్యూస్ తాగలేమనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనె లాంటివి కలుపుకుంటే సరి

## ప్రెగ్నెన్సీ సమయంలో ప్రయాణిస్తున్నారా?
# ఈ విషయం తప్పక తెలుసుకోండి..



గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని.. మనలో చాలా మందికి ట్రావెలింగ్ చాలా సరదా. అయితే అన్ని సమయాల్లో ఆ అలవాటు ఆనందాన్ని నింపదు. ముఖ్యంగా గర్భిణీలు ప్రయాణాల సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ సమయంలో వారి ఆరోగ్యం చాలా సున్నితంగా ఉంటుంది. గర్భధారణ సమయంలో సాధారణంగానే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తుతూ ఉంటాయి. గర్భిణీలు ఈ సమయంలో తల్లి, బిడ్డ ఆరోగ్యం కోసం చాలా జాగ్రత్తగా ఉండాలని అందుకే వైద్యులు పదే పదే సూచిస్తుంటారు. అయితే ప్రెగ్నెన్సి సమయంలో ప్రయాణించాలంటే అమ్మాయిలు కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే చిన్న నిర్లక్ష్యం కొన్నిసార్లు తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. అందువల్ల గర్భిణీ సుదీర్ఘ ప్రయాణానికి వెళ్లే ముందు ఈ కింది జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

### వైద్యుడిని సంప్రదించాలి

ప్రెగ్నెన్సి సమయంలో అమ్మాయిలు దూర ప్రయాణాలు చేసే ముందు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వారికి ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే లేదా రోజూ మందులు వాడుతుంటే.. ఇలాంటి వారు తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలి. తనిఖీ తర్వాత డాక్టర్ మీకు సరైన సలహా ఇస్తారు.

### ఆహారంపై శ్రద్ధ

గర్భిణీలు ప్రయాణాలలో జంక్ ఫుడ్, వేయించిన, కారంగా ఉండే ఆహారాన్ని తినకూడదు. అలాంటి ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందువల్ల ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు శుభ్రమైన నీళ్లు తాగాలి. అలాగే వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాన్ని తినకుండా నిరోధించాలి. ప్రయాణ సమయంలో అలసట చాలా సాధారణం. ముఖ్యంగా గర్భిణీలు సులువుగా అలసి పోతారు. కాబట్టి ఈ సమయంలో విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం. అలాగే తగినంత నిద్ర కూడా అవసరం. అలసట, నిద్ర లేకపోవడం మీ రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. నిద్ర లేకపోవడం అలసట, ఒత్తిడికి దారితీస్తుంది. కాబట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం.


### సౌకర్యవంతమైన సీట్లను ఎంచుకోవాలి

ప్రయాణ సమయంలో సౌకర్యవంతమైన సీటును ఎంచుకోవాలి. మీరు రైలులో ప్రయాణిస్తుంటే, వాష్‌రూమ్‌కు దగ్గరగా ఉన్న సీటును ఎంచుకోండి. ఎందుకంటే తరచుగా వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి ఉంటుంది. వదులుగా, సౌకర్యవంతమైన దుస్తులు ధరించాలి. ముఖ్యంగా కారులో ప్రయాణిస్తుంటే మాత్రం సీటు బెల్ట్ ధరించడం గుర్తుంచుకోవాలి. అలాగే మీరు వెళ్లే ప్రదేశం వాతావరణం, ఆహారం, తాగునీటి గురించి ముందుగానే క్షుణ్ణంగా తెలుసుకోవాలి. ఎక్కి దిగాల్సిన ప్రదేశాలకు వెళ్లకుండా ఉండటమే మంచిది. మీరు వెళ్లే ప్రదేశం చుట్టుపక్కల ఉన్న ఆసుపత్రులు, వైద్యుల గురించి కూడా సమాచారం ముందే సేకరించాలి. ఒకవేళ ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఆ వైద్యుడిని సంప్రదించడంలో ఆలస్యం చేయకూడదు.

### ముఖ్యమైన మందులను వెంట తీసుకెళ్లాలి

గర్భధారణ సమయంలో ప్రయాణించేటప్పుడు మందులను ఎల్లప్పుడూ మీతో తీసుకెళ్లాలి. దీన్ని నిర్లక్ష్యం చేయవద్దు. ప్రయాణ తేదీకి కొన్ని రోజుల ముందే వైద్యుడిని సందర్శించి, మీకు ఏదైనా సమస్య ఉంటే అతనికి తెలియజేయాలి. తద్వారా వైద్యులు మీకు అవసరమైన మందులను అందిస్తారు. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం..
## షుగర్‌ను కూకటివేళ్ల నుండి నయం చేసే దివ్యాస్త్రం..!




మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటిపువ్వుతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఫైబర్, ప్రోటీన్స్, విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి. ఎముకలను బలంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయి. అరటి పువ్వులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అరటి పువ్వులో విటమిన్లు ఏ సీ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ జబ్బులు రాకుండా వ్యాధులను నివారిస్తాయి. దీనిలో ఉండే మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ముఖ్యంగా దీనిలో ఉండే విటమిన్ బి6.. మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అరటి పువ్వును ఆహారంలో భాగంగా చేసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక వ్యాధులు కూడా తగ్గుతాయి. అరటి పువ్వులో మెగ్నీషియం చాలా సమృద్ధిగా ఉంటుంది. మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటి పువ్వులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నొప్పి, వాపులు, ఆర్థరైటిస్ వంటి సమస్యల్ని ఇవి తొలగిస్తాయి. అరటి పువ్వును తీసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన, డిప్రెషన్ వంటి బాధలు కూడా ఉండవు. అరటి పువ్వు తీసుకుంటే పాలిచ్చే తల్లుల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 08 - 11 - 2025

# ఫాస్టాగ్ యూజర్లకు బిగ్ అలర్ట్- ప్రాసెస్ పై కొత్త రూల్స్

ఫాస్టాగ్ వినియోగదారులకు ఉపశమనం- కేవైవీ ప్రాసెస్ మరింత సులభతరంఫాస్టాగ్ యూజర్లకు ఉపశమనం కలిగించే నిర్ణయం తీసుకుంది. నో యువర్ వెహికల్ ప్రక్రియను మరింత సులభతరం చేసింది. ఫాస్టాగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, వినియోగదారులకు నిరంతర, సులభమైన సేవలను అందించడమే లక్ష్యంగా ఎన్?హెచ్ఏఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఇండియన్ హైవేస్ మేనేజ్ మెంట్ కంపెనీ లిమిటెడ్ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ సర్క్యులర్?లో ఏముందంటే?ఇక టోల్ ప్లాజా వద్ద ఆపాల్సిన పనిలేదుఇక నుంచి వాహనం విండ్ స్క్రీన్‌పై అమర్చిన డివైజ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేష ఎసాంకేతికతను ఉపయోగించి ఆటోమేటిక్ టోల్ చెల్లింపును అనుమతిస్తుంది. దీంతో వాహనదారులు నగదు లావాదేవీల కోసం టోల్ ప్లాజా వద్ద ఆగాల్సిన అవసరం లేదు.ఫాస్టాగ్ సేవలకు కొంత సమయంకవైవీ ప్రక్రియను పూర్తి చేయని వాహనాల ఫాస్టాగ్ సేవలు యాక్టివ్?గా ఉంటాయి. ఫాస్టాగ్ సేవలను తక్షణమే నిలిపివేయకుండా కేవైసీ పక్రియను పూర్తి చేసేందుకు వినియోగదారులకు కొంత సమయం ఇస్తారు. ఫాస్టాగ్ యూజర్లకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఈ మార్పు తీసుకొచ్చారు. ఈ నిర్ణయం కేవైవీ ప్రక్రియను పూర్తి చేయని వారికి భారీ ఊరట కలిగించనుంది.సైడ్ ఫొటోలు అవసరం లేదుఅలాగే కేవైవీ ప్రక్రియను పూర్తి చేసేందుకు ఇక నుంచి కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాహనాల సైడ్ ఫొటోలు అవసరం లేదు. నంబర్ ప్లేట్, ఫాస్టాగ్ కనిపిస్తున్న వాహనం ముందు వైపు చిత్రాన్ని మాత్రమే అప్లోడ్ చేస్తే సరిపోతుంది.ఆటోమేటిక్ ఆర్సీవినియోగదారులు వాహనం నంబర్, ఛాసిస్ నంబర్ లేదా మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేసి 'వాహన్' పోర్టల్ నుంచి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్సీ) వివరాలను ఆటోమేటిక్‌గా పొందొచ్చు. అలాగే ఒకే మొబైల్ నంబర్‌పై ఒకటి కన్నా ఎక్కువ వాహనాలు రిజిస్టర్ అయి ఉంటే ఏ వాహనానికి కేవైవీ




పూర్తి చేయాలో ఎంపిక చేసుకునే అవకాశాన్ని యూజర్లకు కల్పించారు.స్ఎంఎస్ అలర్ట్స్కేవైవీ విధానం అమల్లోకి రాకముందు జారీ చేసిన ఫాస్టాగ్స్ యథావిధిగా పనిచేస్తాయి. అయితే కేవైసీకి వవినియోగదారులకు ఫాస్టాగ్ జారీ చేసే బ్యాంకుల నుంచి ఎస్ఎంఎస్ నోటిఫికేషన్లు వస్తాయి.

# పన్నులు పిండేస్తున్నారు.. గత 11 ఏండ్లలో 274 శాతం పెరుగుదల




కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నది. 11 ఏండ్ల క్రితం గద్దెనెక్కిన ఈ ప్రభుత్వ పెద్దలు.. పన్ను పోటును మరింత పదునెక్కించారు మరి.

**దేశంలో ఏటా ప్రత్యక్ష పన్ను వసూళ్లు పైపైకి..**

వార్షిక వసూళ్లు రూ.7 లక్షల కోట్ల నుంచి 27 లక్షల కోట్ల వరకు ఎగిసిన వైనం కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు పన్నులతో ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తున్నది. 11 ఏండ్ల క్రితం గద్దెనెక్కిన ఈ ప్రభుత్వ పెద్దలు.. పన్ను పోటును మరింత పదునెక్కించారు మరి. ఈ దశాబ్దానికిపైగా కాలంలో దేశంలో ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఏకంగా 274 శాతం పెరిగిపోయాయంటే పన్నుల భారం ఏ స్థాయిలో ఎక్కువైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కాంగ్రెస్ నేతృత్వంలోని గత యూపీఏ సర్కారు హయాంలో చివరి ఆర్థిక సంవత్సరమైన 2013-14లో రూ.7.22 లక్షల కోట్లుగా ప్రత్యక్ష పన్నుల వసూళ్లుంటే.. గత ఆర్థిక సంవత్సరం (2024-25) రూ.27.03 లక్షల కోట్లుగా ఉన్నాయి.

**కొత్త పన్ను విధానంతో..**

కొత్త ఆదాయ పన్ను విధానంతో పన్ను మినహాయింపులు, కోతలకు తావు లేకుండా చేశారని కేంద్ర ప్రభుత్వంపై పలువురు ఆర్థిక నిపుణులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పాత పన్ను విధానంలో సేవింగ్స్‌కు, పెట్టుబడులకు ప్రాధాన్యత ఉండేదని, దీంతో దేశం పొదుపు దిశగా నిర్మాణాత్మకంగా అడుగులేసిందని పేర్కొంటున్నారు. అయితే ప్రతీ బడ్జెట్‌లో పాత పన్ను విధానానికి స్వస్తి పలికేలా.. కొత్త పన్ను విధానంలోనే మార్పులు చేస్తున్నారని, ఇది సరికాదన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. ఖజానాను నింపుకోవడానికి ప్రజలపై పన్నుల భారాన్ని మోపడం తగదని చెప్తున్నారు. నిజానికి వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళు కూడా ఏటేటా పెరుగుతూపోతున్న సంగతి విదితమే. దీంతో అటు ప్రత్యక్ష, ఇటు పరోక్ష పన్నుల్ని ప్రజానీకం నుంచి సర్కారు పిండుకుంటున్నట్టవుతున్నది.

**రిఫండ్స్ విషయానికొస్తే..**

ఈ 11 ఏండ్లలో రిఫండ్స్ కూడా 474 శాతం పెరిగినట్టు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు చెప్తున్నది. 2013-14లో రూ.83,008 కోట్లుగా ఉన్న రిఫండ్స్.. 2024-25లో రూ.4,76,743 కోట్లుగా ఉన్నట్టు తేలింది. 2014 నుంచి ఇప్పటిదాకా చూసినైట్లైతే ఐటీ రిటర్న్స్ దాఖలుచేసేవారు 133 శాతం పెరిగారు. 2024-25లో 8.89 కోట్లకుపైగా ట్యాక్స్‌పేయర్స్ ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నులను దాఖలు చేశారు. 2013-14లో 3.8 కోట్లుగానే ఉన్నారు. కాగా, గత 2024-25 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10 వరకు రిఫండ్స్ అనంతరం నికర ప్రత్యక్ష పన్నుల ఆదాయం రూ.73,893 కోట్లుగా ఉన్నది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి జూలై 10దాకా రూ.1.02 లక్షల కోట్లుగా నమోదైంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు ఈసారి రూ.6.65 లక్షల కోట్లుగా, పోయినసారి రూ.6.44 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఏడాది క్రిందటితో పోల్చితే 3.17 శాతం పెరిగాయి

# బాలెనో, ఎర్టిగా వాహనాలు ప్రియం




మారుతి సుజుకీ..ఎర్టిగా, బాలెనో వాహన ధరలను 1.4 శాతం వరకు పెంచుతున్నట్టు ప్రకటించింది. ఈ రెండు మాడళ్లలో భద్రత ప్రమాణాలను మెరుగుపర్చడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను నెలకొల్పింది. మారుతి సుజుకీ..ఎర్టిగా, బాలెనో వాహన ధరలను 1.4 శాతం వరకు పెంచుతున్నట్టు ప్రకటించింది. ఈ రెండు మాడళ్లలో భద్రత ప్రమాణాలను మెరుగుపర్చడంలో భాగంగా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను నెలకొల్పింది. దీంతో వీటి ధరలను పెంచాల్సి వచ్చిందని కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది.ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనో రూ.6.7 లక్షల నుంచి రూ.9.92 లక్షల లోపు, ఎర్టిగా రూ.8.97 లక్షల నుంచి రూ.13.25 లక్షల లోపు లభించనున్నాయి

# ఐవోబీ వడ్డీరేట్ల తగ్గింపు




ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్(ఐవోబీ) రుణగ్రహీతలకు శుభవార్తను అందించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని పది బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్(ఐవోబీ) రుణగ్రహీతలకు శుభవార్తను అందించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని పది బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. తగ్గించిన రేట్లు వెంటనే అమలులోకి రానున్నట్లు బ్యాంక్ వెల్లడించిందిబ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై వడ్డీరేటును 8.25 శాతం నుంచి 8.15 శాతానికి దించిన సంస్థ..నెల రోజుల రుణాలపై ఎంసీఎల్ఆర్ 8.40 శాతానికి తగ్గించింది. అంతకుముందు ఇది 8.50 శాతంగా ఉన్నది. అలాగే మూడు, ఆరు, ఏడాది కాలపరిమితి కలిగిన రుణాలపై పది బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో వడ్డీరేట్లు వరుసగా 8.55 శాతం, 8.80 శాతం, 9 శాతానికి దిగొచ్చాయి

# చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం..





సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ సవల్లో అంతరాయం ఏర్పడింది. సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. చాట్‌బాట్‌ను ఓపెన్ చేస్తుంటే.. ఎర్రర్ మెసేజ్‌లు వస్తున్నాయి. చాట్ హిస్టరీ లోడ్ అవ్వట్లేదు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు.డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. భారత్ సహా ఉత్తర అమెరికా, ఐరోపా, ఆసియా దేశాల్లోని యూజర్లు ఈ సమస్యలు ఎదుర్కొన్నారు. దాదాపు 82 శాతం మంది యూజర్లు చాట్‌జీపీటీ సేవలు పొందలేకపోతున్నారు. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. తాజా సమస్యపై 'ఓపెన్‌ఏఐ సంస్థ స్పందించింది. సమస్యను గుర్తించామని, దాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. చాట్‌జీపీటీ రికార్డ్ మోడ్, సోరా, కోడెక్స్ వంటి సేవల్లో అంతరాయం ఉన్నట్లు తెలిపింది

# క్రెడిట్‌కార్డులు తెగ వాడేస్తున్నారు..!




తక్కువ వేతనాలు కారణమట..! దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరుగుతోంది. ఈ ఏడాది తొలి ప్రథమార్థంలో దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డుల ద్వారా జరిగిన లావాదేవీలు 15శాతం పెరిగినట్లు ఆర్‌బీఐ గణాంకాలు చెప్పాయి. ఇ-కామర్స్, ఫుడ్ డెలివరీతో పాటు ఇతర అవసరాల కోసం క్రెడిట్‌కార్డుల వినియోగం పెరిగినట్లు భావిస్తున్నారు. దేశంలో క్రెడిట్ కార్డుల వినియోగం భారీగా పెరుగుతోంది. ఈ ఏడాది తొలి ప్రథమార్థంలో దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డుల ద్వారా జరిగిన లావాదేవీలు 15శాతం పెరిగినట్లు ఆర్‌బీఐ గణాంకాలు చెప్పాయి. ఇ-కామర్స్, ఫుడ్ డెలివరీతో పాటు ఇతర అవసరాల కోసం క్రెడిట్‌కార్డుల వినియోగం పెరిగినట్లు భావిస్తున్నారు. బ్యాంకులు సైతం ఈఎంఐ ఆఫర్లు, క్యాష్‌బ్యాక్, రివార్డ్ పాయింట్ల పేరుతో ఆఫర్లు సైతం ఇస్తున్నాయి. తాజాగా ఓ అధ్యయనంలో కీలక విషయాలు వెల్లడయ్యాయి.క్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు క్రెడిట్‌కార్డులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నట్లు పేర్కొంది. థింక్ 360 ఏఐ అధ్యయనం ప్రకారం.. నెలకు రూ.50వేల కంటే తక్కువ జీతం ఉన్న వారిలో 93శాతం మంది క్రెడిట్‌కార్డులపై ఆధారపడుతున్నట్లు చెప్పింది. అదే సమయంలో స్వయం ఉపాధి పొందుతున్న 85శాతం మంది సైతం క్రెడిట్‌కార్డులపై ఆధారపడుతున్నట్లుగా అధ్యయనం వెల్లడించింది. ఇప్పుడు పే తర్వాత (బీఎన్‌పీఎల్) సేవలను 18శాతం స్వయం ఉపాధి, వేతన జీవులు 15శాతం మంది ఉపయోగిస్తున్నట్లు డేటా పేర్కొంది.ఈ అధ్యయనం రూ.20వేల మంది ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులపై నిర్వహించింది. ఈ సందర్భంగా థింక్ 360 ఏఐ ఫౌండర్, సీఈవో అమిత్ దాస్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న భారతదేశ క్రెడిట్ ల్యాండ్ స్కేప్‌లో క్రెడిట్‌కార్డులు, బీఎన్‌పీఎల్ ఇప్పుడు వేతన జీవులతో పాటు ఉపాధి పొందుతున్న వారికి ప్రతీ ఒక్కరికీ అవసరంగా మారాయన్నారు. పెరుగుతున్న ఫిన్ టెక్ కంపెనీలు డిజిటల్ లోన్ రెవల్యూషన్‌ను తీసుకువచ్చాయన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీలు రూ.92వేల కోట్లకుపైగా వ్యక్తిగత రుణాలు ఇచ్చాయి. ఇది మొత్తం రుణాల సంఖ్యలో 76శాతం ఉన్నట్లుగా సూచిస్తుందని పేర్కొన్నారు.

# యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలో కొత్త సపోర్ట్ చాట్ ఫీచర్‌ను తీసుకురానున్న వాట్సాప్..!



ఐఓఎస్ యూజర్లకు వాట్సాప్ మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. స్పెషల్ సపోర్ట్ చాట్ ద్వారా ఏఐ యూజర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నది. ఈ కొత్త ఫీచర్ వాట్సాప్ యాప్ తాజా వెర్షన్‌లోకి రాగా.. రాబోయే వారాల్లో మిగతా యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఐఓఎస్ యూజర్లకు వాట్సాప్ మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. స్పెషల్ సపోర్ట్ చాట్ ద్వారా ఏఐ యూజర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నది. ఈ కొత్త ఫీచర్ వాట్సాప్ యాప్ తాజా వెర్షన్‌లోకి రాగా.. రాబోయే వారాల్లో మిగతా యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఈ సపోర్ట్ చాట్ కోసం మొదట వాట్సాప్ సెట్టింగ్‌లోకి వెళ్లాలి. అందులో హెల్ప్ బటన్‌పై క్లిక్ చేయాలి. అందులో హెల్ప్‌సెంటర్ బటన్‌పై క్లిక్ చేస్తే కాంటాక్ట్ అస్ ై క్లిక్ చేసి యాక్సెస్ చేయొచ్చు. దాంతో యూజర్లు అధికారిక వాట్సాప్ సపోర్ట్ ఖాతా అని సూచించే మెటా వేరిఫైడ్ బ్లూ టిక్‌తో కొత్త చాట్ విండో ఓపెన్ అవుతుంది.ఈ చాట్‌లో యూజర్లు అడిగే ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఇస్తుంది. ఈ సమాధానాలన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాత్రమే జనరేట్ చేస్తుంది. అయితే, ఈ సమాధానాల్లో కొన్ని తప్పు, లేదా అనుచిత సమాచారం ఉండవచ్చని నోటిఫికేషన్ వస్తుంది. ప్రతి సమాధానం కిందట %వీమ్ము ూ×% ఇండికేటర్, టైమ్‌స్టాంప్ సైతం ఉంటుంది. వినియోగదారులు తమ సమస్యలను నేరుగా టెక్ట్స్ ద్వారా, స్క్రీన్‌షాట్స్‌ల ద్వారా పంచుకోవచ్చు. రెస్పాన్స్ సైతం వేగంగా ఉంటుంది. ప్రతి చాట్‌కు ఒక సపోర్ట్ టికెట్ నెంబరు కూడా ఇస్తారు. ఈ ఫీచర్ తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. వినియోగదారుడు మానవ సహాయం కోరితే.. సహాయక సిబ్బంది జోక్యం చేసుకుంటారని పేర్కొంటూ యూజర్లకు ఓ ఆటోమేటెడ్ సందేశం కనిపిస్తుంది.

# భారత్‌లో టెస్లా ' మోడల్ కార్ల అమ్మకాలు



రూ.59.89 లక్షల నుంచి ప్రారంభం ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో తొలి షోరూంను ప్రారంభించిన విషయం తెలిసిందే.ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ )కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం (టెస్లా భారత్‌లో తొలి షోరూంను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం ముంబై నడిబొడ్డున ఉన్న బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లోని మేకర్ మ్యాక్సిటీ మాల్‌లో టెస్లా తన తొలి షోరూంను గ్రాండ్‌గా లాంచ్ చేసింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది.భారత్‌లో (రియర్-వీల్ డ్రైవ్), లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది.ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది

# ఎస్‌జీబీ రిటర్న్స్ అదుర్స్.. 2017-18 సిరీస్ మెచ్యూరిటీ తేదీని ప్రకటించిన ఆర్బీఐ సావరిన్ గోల్డ్ బాండ్ల




(ఎస్‌జీబీ)లో పెట్టుబడులు పెట్టిన మదుపరుల పంట పండింది. 2017-18 ఎస్‌జీబీ సిరీస్ మెచ్యూరిటీ తేదీలను ఆర్బీఐ ప్రకటించింది. దీంతో ఇన్వెస్టర్లకు 317 శాతం రాబడులు వస్తున్నాయి. కాగా, గత కొన్నేండ్లుగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న విషయం తెలిసిందే. మదుపరులకు 300 శాతానికిపైగా రాబడులుసావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)లో పెట్టుబడులు పెట్టిన మదుపరుల పంట పండింది. 2017-18 ఎస్‌జీబీ సిరీస్ మెచ్యూరిటీ తేదీలను ఆర్బీఐ ప్రకటించింది. దీంతో ఇన్వెస్టర్లకు 317 శాతం రాబడులు వస్తున్నాయి. కాగా, గత కొన్నేండ్లుగా బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గత నెలలో ఆల్‌టైమ్ హై రికార్డులూ నమోదైన సంగతీ విదితమే. ఇదిలావుంటే 2017-18 ఎస్‌జీబీ సిరీస్-6 తుది విమోచన విలువను ఆర్బీఐ విడుదల చేసింది. గురువారమే (నవంబర్ 6) దీని మెచ్యూరిటీ తేదీ. ఈ సిరీస్ తొలి ఇష్యూ 2017 నవంబర్ 6న జరిగినది తెలిసిందే.ఇదీ సంగతి..సావరిన్ గోల్డ్ బాండ్లకు ఫిక్స్‌డ్ వడ్డీరేటు ఉంటుంది. ఏడాదికి ఇది 2.50 శాతం. ఏటా రెండుసార్లు వడ్డీని మదుపరుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. తుది వడ్డీ చెల్లింపులు మాత్రం మెచ్యూరిటీ సమయంలో అసలు మొత్తాలతోనే జరుగుతాయి. కాగా, వ్యక్తిగత మదుపరులు ఈ ఎస్‌జీబీల రిడెంప్షన్‌పై ప్రత్యేకంగా మూలధన లాభాల పన్ను మినహాయింపును పొందగలరు. అయితే కంపెనీలు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్) లేదా ఇతరులకు వర్తించదు.317% రాబడులు ఇలా..సావరిన్ గోల్డ్ బాండ్లను కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్బీఐ జారీ చేస్తుంది. ఎస్‌జీబీ స్కీంలో గోల్డ్ బాండ్లు జారీ అయిన తేదీ దగ్గర్నుంచి 8 ఏండ్లు దాటిన తర్వాత మెచ్యూరిటీ ఉంటుంది. నిజానికి ఐదేండ్ల లాకిన్ పీరియడ్ తర్వాత ఎప్పుడైన ఉపసంహరించుకోవచ్చు. ఇక 2017-18లో వచ్చిన ఈ 6 సిరీస్‌కు సంబంధించి ఫైనల్ రిడెంప్షన్ వాల్యూను ఆర్బీఐ ఒక్కో యూనిట్‌కు రూ.12,066గా నిర్ణయించింది. బాండ్లు జారీ అయినప్పుడు ప్రామాణిక రేటు ప్రకారం గ్రాము విలువ రూ.2,945గానే ఉన్నది. ఆన్‌లైన్‌లో కొన్నవారికి రూ.50 రాయితీ వచ్చింది. దీంతో వారికి రూ.2,895కే లభించింది. ఈ లెక్కన ఇప్పుడు ఈ పెట్టుబడులపై వీరికి దాదాపు 317 శాతం రాబడులు వస్తున్నాయి. ఉదాహరణకు ఆర్బీఐ నిర్ణయించిన రిడెంప్షన్ వాల్యూ రూ.12,066 నుంచి ఈ రూ.2,895ని తీసేస్తే వచ్చే మొత్తం రూ.9,171 (వడ్డీ అదనం). దీన్ని (రూ.9,171) రూ.2,895తో భాగించి ఆ వచ్చే మొత్తాన్ని (రూ.3.1678) 100తో గుణిస్తే 316.78 శాతంగా తేలుతుంది. దీంతో పెట్టిన పెట్టుబడులపై 300 శాతానికిపైగా రాబడులను ఎస్‌జీబీ సిరీస్-6 ఇన్వెస్టర్లు పొందుతున్నారన్నమాట.

# లక్షకు చేరువలో పుత్తడి



బంగారం ధరలు మళ్లీ భగ్గుమంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ అధికంగా ఉండటంతో దేశీయంగా ధరలు పుంజుకుంటున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ పదిగ్రాముల ధర రూ.710 అధికమై రూ.99 వేల నుంచి రూ.99,710కి చేరుకున్నది. హైదరాబాద్, జూలై 12: బంగారం ధరలు మళ్లీ భగ్గుమంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ అధికంగా ఉండటంతో దేశీయంగా ధరలు పుంజుకుంటున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ పదిగ్రాముల ధర రూ.710 అధికమై రూ.99 వేల నుంచి రూ.99,710కి చేరుకున్నది.అలాగే 22 క్యారెట్ కలిగిన గోల్డ్ ధర రూ.650 అధికమై రూ.91,400 పలికింది. అంతకుముందు ఇది రూ.90,750గా ఉన్నది. బంగారంతోపాటు వెండి ధరలు భారీగా పుంజుకున్నాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతో కిలో వెండి రూ.4 వేలు అధికమై రూ.1.25 లక్షలకు చేరుకున్నది.




# పిల్లల కోసం ఆ మాత్రం చేయలేరా? ఆసక్తిగా సంతాన ప్రాప్తిరస్తు ట్రైలర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న తాజా చిత్రం సంతాన ప్రాప్తిరస్తు ఈ మూవీకి సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో సంతానం కోసం యువత పడే పాట్లను ఇందులో చూపించనున్నారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చూస్తే లవ్, పెళ్లి, పిల్లలు అనే కాన్సెప్ట్‌తో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. చెప్పినమాట విననివాడే కొడుకు.. చెప్పినమాట విన్నట్లు నటించేవాళ్లే కూతురు.. అంతే పెద్దా తేడా లేదు... అనే డైలాగ్స్ నవ్వులు తెప్పిస్తున్నాయి. ప్రేమ పెళ్లి తర్వాత పిల్లల కోసం మన హీరో ఎన్ని కష్టాలు పడ్డారనేదే సంతాన ప్రాప్తిరస్తు. ఇంకెందుకు ఆలస్యం ట్రైలర్ చూసేయండి. ఈ చిత్రాన్ని పిల్లల దినోత్సవం కానుకగా నవంబర్ 14న రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, జీవన్ కుమార్, తాగుబోతు రమేష్, రచ్చ రవి కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాకు సునీల్ కశ్యప్ సంగీతమందించారు.


# అల్లు అర్జున్ లైనప్ చూస్తే షాక్ అవ్వాల్సిందే .. ఇక బన్నీ కెరీర్ నెక్స్ట్ లెవెల్‌కి




స్టైలిష్ స్టార్ నుండి ఐకాన్ స్టార్‌గా మారి నేషనల్ అవార్డ్ విన్నర్‌గా ఎదిగిన అల్లు అర్జున్ ఇప్పుడు ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత హైప్ ఉన్న నటులలో ఒకరుగా నిలిచాడు. ప్రతి సినిమాలో తన స్టైల్, యాటిట్యూడ్, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్నాడు.. పుష్ప: ది రైజ్ తర్వాత దేశవ్యాప్తంగా బన్నీ పేరు మార్మోగిపోతోంది. ఇప్పుడు ఆయన చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తే నిజంగా ఇండస్ట్రీ షాక్ అవుతోంది. ప్రస్తుతం బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో నటించబోతున్నాడు. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అట్లీ మాస్ కమర్షియల్ టచ్, బన్నీ ఎనర్జీ కలిస్తే అది దేశవ్యాప్తంగా హవా చేసే సినిమా అవుతుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. కేజీఎఫ్, సలార్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయికి ఎదిగిన దర్శకుడు ప్రశాంత్ నీల్తో అల్లు అర్జున్ జట్టు కట్టబోతున్నాడని సమాచారం. రవణం అనే టైటిల్‌తో దిల్ రాజు మధ్యవర్తిత్వంలో ఈ ప్రాజెక్ట్ డిస్కషన్స్ స్టేజ్‌లో ఉన్నట్లు ఫిలిం నగర్ టాక్. ఈ కాంబినేషన్ వస్తే అది హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. మహేష్ బాబు ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత ఎస్.ఎస్. రాజమౌళి అల్లు అర్జున్‌తో సినిమా చేయనున్నాడనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. 'పుష్ప' రేంజ్‌లో యాక్షన్, రాజమౌళి మేకింగ్ కలిస్తే అది ఇండియన్ సినిమాకు కొత్త ప్రమాణాలు సెట్ చేసే మూవీ అవుతుందని అభిమానులు నమ్ముతున్నారు. బాలీవుడ్ మాస్టర్ ఫిల్మ్ మేకర్ సంజయ్ లీలా భన్సాలీతో కూడా బన్నీ స్క్రిప్ట్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. పుష్ప తర్వాత వీరిద్దరూ టచ్‌లో ఉన్నారని, భన్సాలీ స్టైల్, అల్లు అర్జున్ స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే అవార్డ్ రేంజ్ మూవీ అవుతుందని టాక్. ఇక మాస్ ఆడియన్స్‌ను ఉద్దేశించి బోయపాటి శ్రీను దర్శకత్వంలో సరైనోడు 2 రూపుదిద్దుకునే అవకాశముంది. బోయపాటి ఇప్పటికే బేసిక్ ఐడియా రెడీ చేసుకున్నారని, బన్నీ గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురుచూస్తున్నారని సమాచారం. అలాగే కొరటాల శివ కూడా బన్నీ కోసం కొత్త స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. ఇంకా అధికారిక ప్రకటనలు వెలువడకపోయినా, అల్లు అర్జున్ ఈ లైనప్‌ను ఫైనల్ చేస్తే ఆయన స్థాయి పాన్ ఇండియా మాత్రమే కాదు , గ్లోబల్ స్టార్ స్థాయికి చేరుకోవడం ఖాయమని అభిమానులు అంటున్నారు.

# అన్‌లిమిటేడ్ ఫన్.. ఫంకీ రిలీజ్ ఎప్పుడంటే?

మాస్ కా దాస్‌గా పేరున్న టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్ మాస్ చిత్రాలతో పాటు కామెడీ ఎంటర్‌టైనర్లతోనూ మెప్పించారు. ఈ ఏడాది లైలా అనే రొమాంటిక్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. అయితే ఈ సినిమా అభిమానులను అంతగా మెప్పించలేకపోయింది. ప్రస్తుతం మరో ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ దర్శకత్వంలో వస్తోన్న మూవీ ఫంకీ ఇప్పటికే టీజర్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిత్రంలో కయాద్ లోహర్ హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు వెల్లడించారు. 2026 ఏప్రిల్ 3న సమ్మర్‌లో థియేటర్లలో ఫంకీ సందడి చేయనుందని తెలిపారు. ఈ మేరకు స్పెషల్ పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వీకే నరేశ్, వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.




# ప్రభాస్ 'స్పిరిట్'లో దగ్గుబాటి హీరో .. నెట్టింట హాట్ టాపిక్‌గా మారిన రూమర్!

టాలీవుడ్ నుంచి రాబోతున్న పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్స్‌లో ఒకటి 'స్పిరిట్' చిత్రం ఒకటి. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్', 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టిన సందీప్ ఇప్పుడు ప్రభాస్‌ను ఏ రీతిలో చూపించబోతున్నాడు? అనేది అభిమానుల్లోనే కాదు, మొత్తం సినీ వర్గాల్లోనూ ఎగ్జైట్మెంట్ క్రియేట్ చేస్తోంది. సమాచారం ప్రకారం, చిత్రం ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తయింది. ఇటీవల హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ నెల చివర్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. నిర్మాతలు ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా త్రిప్తి ద్రిమి నటిస్తుండగా, ప్రకాశ్ రాజ్, కాంచన కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక కొరియన్ నటుడు డాన్ లీ కూడా ఈ కథలో భాగమవుతున్నట్టు సమాచారం. సందీప్ సినిమాల్లో ప్రతినాయక పాత్రలకు ఎప్పటిలాగే ఈసారి కూడా భారీ ప్రాధాన్యం ఉండబోతుందని టాక్. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో హాట్ రూమర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, దగ్గుబాటి కుటుంబానికి చెందిన హీరో అభిరామ్ ఈ సినిమాలో ఒక కీలక పాత్రలో నటిస్తున్నాడని ప్రచారం సాగుతోంది. తన పాత్రకు యారోగెన్సీ, ఓవర్ యాటిట్యూడ్, పవర్ఫుల్ ప్రెజెన్స్ ఉంటుందని ఫిల్మ్ సర్కిల్స్ చెబుతున్నాయి. అందుకు అనుగుణంగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా స్వయంగా అభిరామ్‌ను అప్రోచ్ చేశారని ఇండస్ట్రీ టాక్. అయితే ఈ వార్తపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. దగ్గుబాటి కుటుంబం నుంచి వెంకటేష్, రానా ఇప్పటికే విజయవంతమైన కెరీర్‌ను కొనసాగిస్తుండగా, అభిరామ్ మాత్రం తన మొదటి చిత్రం 'అహింస' (దర్శకుడు తేజ)తో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఆ సినిమా విడుదలైపోయిందనే విషయం కూడా చాలా మందికి తెలియకపోవడం ఆయన కెరీర్ స్తబ్దతకు కారణమైంది. ఇలాంటి సమయంలో 'స్పిరిట్' లాంటి భారీ ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కితే అది ఆయన కెరీర్‌లో గేమ్‌చేంజర్ అవుతుందనే అభిప్రాయం ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. సందీప్ వంగా సినిమాల్లో హీరో పాత్రల మాస్ ప్రెజెంటేషన్, ఎమోషనల్ డెప్త్, యాంటగనిస్ట్ పవర్ అన్నీ కలగలిపి ఉంటాయి. అందుకే 'స్పిరిట్'లో ప్రభాస్‌ను కొత్త షేడ్‌లో చూడబోతున్నామనే టాక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఇక అభిరామ్ రోల్ నిజమైతే, ఆ పాత్ర కూడా సినిమాలో ప్రధాన హైలైట్‌గా నిలిచే అవకాశం ఉంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332